సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 13 జూన్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 231

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...





☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ఠ బహుళ విదియ మ.2.17, పూర్వాషాఢ రా.10.47 వర్జ్యం ఉ.7.38 నుంచి 9.19 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.03 నుంచి 8.56 వరకు తిరిగి మ.12.24 నుంచి 1.16 వరకు

## అహ్మదాబాద్‌లో
# కూలిన విమానం

● విమానంలో 242 మంది ప్రయాణికులు ● చాలా మంది మరణించినట్టు చెపుతున్న అధికారులు
● మెడికల్ కాలేజ్ హాస్టల్‌పై విమానం కూలటంతో విద్యార్థుల మరణాలపై ఆరా ● తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్రపతి, ప్రధాని
● ఘటనా స్థలికి మంత్రి రామ్మోహన్ నాయుడు ● ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షిస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా





6లో

## 67 లక్షల మంది విద్యార్థులకు
# తల్లికి వందనం



● గత ప్రభుత్వం కంటే 24.65 లక్షల మందికి అదనంగా ఇస్తున్నాం ● రూ.10,091 కోట్లు ఖర్చు ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వినియోగిస్తాం ● కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా కీలక హామీ అమలు చేస్తున్నాం ● సుపరిపాలనలో మొదటి అడుగు వేశాం ● రౌడీ మూకతో పొదిలి వెళ్లి జగన్ రౌడీయిజం చేశారు ● రాక్షసుల మాదిరి రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు ● ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదు ● నా మంచితనమే ఇప్పటిదాకా చూశారు... అల్లర్లకు పాల్పడితే ఇక ఉపేక్షించను ● మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

2లో

## అమెరికాకు శత్రువుగా ఉండటం ప్రమాదకరం

● స్నేహితుడిగా ఉండటం ప్రాణాంతకం ● పాక్ ఆర్మీ చీఫ్ని మిలిటరీ పెరేడ్కి ఆహ్వానించిన అమెరికా.. ● భారత్ మిత్రదేశం అంటూనే పాకిస్తాన్కి ప్రాధాన్యత.. ● అమెరికా నైజమే వాడుకొని వదిలేయడమంటున్న విశ్లేషకులు..



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## భారీ వర్షాలు వరదలపై
# అప్రమత్తంగా ఉండాలి



3లో

● వరద నిర్వహణకు హైదరాబాద్ తరహాలోనే జిల్లాల్లో ఏర్పాట్లు ● ప్రకృతి విపత్తుల విభాగం బలోపేతానికి ఉన్నత స్థాయి కమిటీ ● వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం ● నష్టం జరిగాక కాదు.. నష్టం జరగకముందే స్పందించాలి ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## హసీనా కట్టడికి మోడీ
# అంగీకరించలేదు

● బంగ్లాదేశ్ ప్రభుత్వంపై ఆమె విమర్శలు సరికాదు
● నిలువరించానని భారత ప్రధాని మోదీని కోరినా ఫలితం శూన్యం
● బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్ తెలిపారు.



6లో

విద్యార్థుల ఉద్యమంతో పదవి కోల్పోయిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రస్తుతం భారత్లో ఆశ్రయం పొందుతున్నారు. దిల్లీ నుంచే సామాజిక మాధ్యమాల వేదికగా బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంపై ఆమె విమర్శలు గుప్పిస్తున్నారు.


## దేవుడి భూములు కబ్జా చేస్తే
# పీడీ యాక్ట్ పెడతాం



3లో

● చెంగిచెర్ల దేవుడి మాన్యాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి సురేఖ ● ఎండోమెంట్ ల్యాండ్‌లకు ఫెన్సింగ్ వేయించి పరిరక్షించాలని అధికారులకు ఆదేశం ● రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హెచ్చరిక

## అంతా ఇంతే!




అన్ని ప్రయాణాలు రద్దు
ఇంట్లో ఉండడమే ముద్దు

## ఏడాది పాలనపై
# జనసేన వీడియో విడుదల

● డిప్యూటీ సీఎంగా ఏడాది పూర్తి చేసుకున్న పవన్ ● ఏడాది విజయాలపై 'జనసేన' ప్రత్యేక వీడియో విడుదల ● సోషల్ మీడియా ట్రెండ్‌తో చర్చనీయాంశం

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాత్ర రోజు రోజుకీ మరింత బలంగా, ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించుకుంటూ ముందుకు సాగుతోంది.



2లో


## రేపు ఓబీసీల పోరు బాట
# పుస్తకావిష్కరణ




3లో

## ప్రభుత్వ బడుల్లోనే
# చదివించాలి

● ప్రైవేట్ పాఠశాల ఆర్భాటాలకు మనం లోనుకావద్దు ● తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలి



3లో

## ఏడాదిలో విధ్వంసం నుంచి
# వికాసం వైపు ప్రయాణం

● మోడీ, చంద్రబాబు,పవన్ నాయకత్వంలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ ● గడచిన పదేళ్లలో రాని పెట్టుబడులు ఏడాదిలో తీసుకువచ్చాం ● దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం ● బాబు సూపర్ సిక్స్‌లో తల్లికి వందనం హామీ నిలబెట్టుకున్నాం ● ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ● సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దుల బండి ● ప్రజల ఆశలు నెరవేర్చే బాధ్యత మాపై ఉంది ● కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్



2లో



# డీఎస్సీ ప్రారంభం అయ్యాయి..ఆపలేం : సుప్రీంకోర్టు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షల నిలిపివేతకు సుప్రీం కోర్టు నిరాకరించింది. మెగా డీఎస్సీ పరీక్షలపై స్టే ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణకు సుప్రీం విముఖత చూపించింది. ఈ కేసులో ఏపీ హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు ధర్మాసనం సూచించింది. జూన్ 16 నుంచి హైకోర్టు వునః ప్రారంభమైన తరువాత అక్కడే పిటిషన్ దాఖలు చేయాలని సుప్రీం తెలిపింది. మెగా డీఎస్సీ ఇప్పటికే ప్రారంభమైనందున వాటిని నిలిపివేయలేమని జస్టిస్ పీకే మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం తేల్చిచెప్పింది. పరీక్షలు ప్రారంభమైన తరువాత మధ్యలో ఎలా ఆపేస్తామని జస్టిస్ మన్మోహన్ అన్నారు. ఏపీ ప్రభుత్వం తరవున హాజరైన అదనవు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనల్లో.. మెగా డీఎస్సీ పరీక్షకు లక్షలాది మంది ఆశావాహులు ఇప్పటికే హాజరయ్యారని, పరీక్షలు జరుగుతున్నాయని, ఈ దశలో వీటిని నిలిపివేస్తే చాలా మందికి అన్యాయం చేసినట్లు అవుతుందని, వారి ప్రాథమిక హక్కులను హరించినట్లు అవుందని చెప్పారు. ఏపీ హైకోర్టును పిటిషనర్ ఎందుకు ఆశ్రయించలేదని జస్టిస్ పీకే మిశ్రా ప్రశ్నించగా.. ఏపీ హైకోర్టుకు సెలవులు ఉన్నాయని అందుకే అదనవు పత్రాలతో సుప్రీం కోర్టును ఆశ్రయించినట్లు పిటిషనర్ తరవు న్యాయవాది తెలిపారు. జూన్ 16న ఏపీ హైకోర్టు తిరిగి ప్రారంభమవుతుందని అవసరమైతే అక్కడే పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీం స్పష్టం చేసింది. ఏపీలో ప్రభుత్వ పాఠశాలల్లో 16,347 బోధనా పోస్టులను భర్తీ చేసేందుకు మెగా డీఎస్సీని ఏర్పాటు చేశారు. దాదావు 5.72 లక్షల మంది అభ్యర్థులు నెల రోజు పాటు ఈ పరీక్షలను రాయనున్నారని.. ఈ దశలో పరీక్షలను నిలిపివేయడం సాధ్యంకాదని సుప్రీం కోర్టు చెప్పింది. భారత రాజ్యంగం కింద ఆర్టికల్ 14, 15 ప్రకారం హక్కులను ఉల్లంఘిస్తుందని పిటిషనర్ తరవు న్యాయవాది వాదించారు. ఏది ఏమైనా జూన్ 16న ప్రారంభంకానున్న ఏపీ హైకోర్టులోనే పిటిషన్ దాఖలు చేసుకోవాలని.. ఇప్పుడు మెగా డీఎస్సీని నిలిపివేయడం సాధ్యం కాదంటూ స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.

# 67 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం

- గత ప్రభుత్వం కంటే 24.65 లక్షల మందికి అదనంగా ఇస్తున్నాం
- రూ.10,091 కోట్లు ఖర్చు ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వినియోగిస్తాం
- కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా కీలక హామీ అమలు చేస్తున్నాం
- సుపరిపాలనలో మొదటి అడుగు వేశాం
- రౌడీ మూకతో పొదిలి వెళ్లి జగన్ రౌడీయిజం చేశారు
- రాక్షసుల మాదిరి రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు
- ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదు
- నా మంచితనమే ఇప్పటిదాకా చూశారు... అల్లర్లకు పాల్పడితే ఇక ఉపేక్షించను
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం అమలు చేస్తామని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాటను నేడు నిలబెట్టుకున్నాం. నేటితో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా హామీని అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీల్లో ఈ పథకం కీలకమైంది. 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,091 కోట్లు తల్లికి వందనం పథకం కింద ఖర్చు చేస్తున్నాం. ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి ఖర్చు చేస్తాం. తల్లికి వందనం పథకం.. అమ్మఒడి పథకానికి మధ్య చాలా వ్యత్యాసం ఉంది. గత ప్రభుత్వం కేవలం 42,61,965 మంది విద్యార్థులకు అమ్మఒడి ఇచ్చారు... మా ప్రభుత్వం 67,27,164 మంది విద్యార్థులకు ఇస్తోంది. అంటే గత ప్రభుత్వం కంటే 24,65,199 మందికి అదనంగా పథకం వర్తింపచేశాం. గత ప్రభుత్వం రూ.5,540 కోట్లు ఇవ్వగా... మేం రూ.8,745 కోట్లు జమ చేస్తున్నాం. వారికంటే రూ.3,205 కోట్లు అదనంగా ఇస్తున్నాం. అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 1వ తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులను కూడా పరిగణలోకి తీసుకున్నామని, స్కూలు అడ్మిషన్లు కాగానే వారికి కూడా డబ్బులు వేస్తామని వివరించారు. తల్లి లేని పిల్లలుంటే తండ్రి, సంరక్షులకు, అనాథ పిల్లలుంటే జిల్లా కలెక్టర్ నిర్దేశించిన వారికి నగదు జమ చేస్తామన్నారు. ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలలలో చదివే 76 వేల మందికి కూడా పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పారదర్శకత కోసం లబ్ధిదారుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తామని చెప్పారు. సాంకేతిక సమస్యలతో ఎవరికైనా ఇబ్బంది కలిగితే దరఖాస్తు చేసుకున్న వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. దీనికోసం ఈ నెల 26 వరకు సమయం ఇస్తున్నామని, 30న తుది జాబితా ప్రకటిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా గురువారం ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.

**బలహీన వర్గాలకే అధిక లబ్ధి**

67.27 లక్షల మంది విద్యార్థుల్లో 29.82 లక్షల మంది బీసీలు, 11.76 లక్షల మంది ఎస్సీలు, 4.26 లక్షల మంది ఎస్టీలు, 66.50 వేల మంది మైనార్టీలు, 8.44 లక్షల మంది ఈడబ్ల్యూసీ విద్యార్థులు ఉన్నారు. జనాభా సమతుల్యతలో భాగంగా ఇదొక ముందడుగు. ఒక కుటుంబంలో ఒక్క బిడ్డ ఉన్న విద్యార్థులు 18,55,760 మంది, ఒక కుటుంబంలో ఇద్దరు బిడ్డలు ఉన్న విద్యార్థులు 29,10,644 మంది ఉన్నారు. ఒక కుటుంబంలో ముగ్గురు బిడ్డలు ఉన్న విద్యార్థులు 6,32,052 మంది ఉన్నారు. నలుగురు పిల్లలున్న తల్లులు 80,212 మంది ఉన్నారు. దక్షిణ భారతదేశమంతా జనాభా తగ్గుతోంది. ఒకప్పుడు ఇద్దరు పిల్లలకంటే ఎక్కువమంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులుగా ప్రకటించాం. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే తక్కువుంటే పోటీకి అనర్హులుగా చేయాల్సి వస్తుంది. అని సీఎం చంద్రబాబు అన్నారు.

**సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు**

అభివృద్ధి, సంక్షేమం ఎన్డీఏకు రెండు కళ్ల లాంటివి. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచి దాన్ని అభివృద్ధికి, సంక్షేమానికి ఖర్చు చేస్తామని చెప్పాం. మాటల్లో చెప్పడం కాకుండా చేతల్లో చేసి చూపించాం. విధ్వంసమైన రాష్ట్రాన్ని ఎలా బాగు చేస్తారని ఎంతోమంది అడిగారు. కష్టాలు వచ్చినప్పుడు కాడి పడేయడం కాదని అందరికీ స్పష్టంగా చెప్పాను.

**ఈ నెల 20న అన్నదాత సుఖీభవ**

అన్నదాతా సుఖీభవ కింద రైతులకు ఏడాదిలో కేంద్రం ఇచ్చే ఆరు వేలతో కలిపి మూడు విడతల్లో మొత్తం రూ. 20 వేలు ఖాతాల్లో వేస్తాం. ఈ పథకం కూడా ఈనెల 20న అమలు చేస్తాం. గత ప్రభుత్వం రైతులకు ఇచ్చింది కేవలం రూ.7,500 మాత్రమే. వాళ్లకు మాకు వ్యత్యాసం రూ.6,500. దీపం పథకం కింద ఆడబిడ్డలకు ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తున్నాం. మత్స్యకారుల సేవలో లక్షా 29 వేల 178 మందికి రూ.259 కోట్లు జమ చేశాం. గత ప్రభుత్వం లక్షా 9వేల 231 మందికి రూ.109 కోట్లే ఇచ్చింది. మన ప్రభుత్వం 19 వేల 947 మందికి అదనంగా ఇచ్చి రూ.150 కోట్లు ఎక్కువ ఖర్చు చేశాం. పింఛన్ల కింద గత పాలకులు ఏడాదికి రూ.21, 631 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం రూ.34 వేల కోట్లు ఇచ్చింది. రూ.12,370 కోట్లు అధికంగా ఖర్చు చేస్తున్నాం. బటన్ నొక్కామని గొప్పలు చెప్పిన వారికి మేం అందించే సంక్షేమ కార్యక్రమాలు అర్థం కావాలి. వాలంటీర్లు లేకపోతే పింఛను ఎలా ఇస్తారని విమర్శించారు. ఒకటో తేదీనే గౌరవప్రదంగా ఇంటికెళ్లి పింఛను అందిస్తున్నాము. దేశంలో ఎక్కడైనా ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్ ఇస్తున్నారా?

**సుపరిపాలనలో మొదటి అడుగు**

గత ఐదేళ్లు రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారు. అభివృద్ధి జాడ లేదు. మద్య నిషేధం గురించి మాట్లాడేవారు ఆదాయాన్ని 25 ఏళ్లకు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. తహసీల్దార్ కార్యాలయాలు సైతం తాకట్టు పెట్టారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు లేవు. రిటైర్డ్ ఉద్యగులకు సరిగా పెన్షన్లు ఇవ్వలేదు. అవన్నీ మా ప్రభుత్వం పరిష్కరించింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 204 అన్నా క్యాంటీన్ల ద్వారా 4 కోట్ల భోజనాలు అందించాం. 21 ఆలయాల్లో నిత్యాన్నదానానికి శ్రీకారం చుడుతున్నాం. 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు ఇస్తాం. ఇప్పటికే రూ.9.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. వీటి ద్వారా 8.50 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. లోకేష్ చైర్మన్గా ఎంప్లాయిమెంట్ జనరేషన్, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ కార్యక్రమానికి వర్కవుట్ చేస్తున్నారు. నిరుద్యోగభృతి పథకం అమలుపైనా కసరత్తు చేస్తున్నాం. ఆడబిడ్డ నిధి పథకానికి పీ4కు లింక్ చేస్తాం. ఇబ్బందుల్ని అధిగమనిస్తున్నాం. రోజులో ఒక గంటపాటైనా ఆర్థికశాఖపై సమీక్షిస్తున్నాను. పేదల్లో అత్యంత నిరుపేదలున్నారు. ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికం నిర్మూలిస్తాం. ప్రజలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలన్నది ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయం. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.




**నా మంచి తనమే ఇప్పటిదాకా చూశారు.. ఇక ఉపేక్షించను**

ప్రజా భద్రత, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకోను. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశం చేసింది చాలక కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేక రాక్షసుల మాదిరి రాష్ట్రంలో కుట్రలు చేస్తున్నారు. దేవతల రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అన్నారు. తెనాలిలో గంజాయి బ్యాచ్ను పరామర్శిస్తారా.? పొదిలికి గూండాలను తీసుకెళ్లి మహిళలపై దాడి చేసి రౌడీయిజం చేస్తారా.? ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదు. సమస్యలను అధిగమనించేందుకు మేము ప్రయత్నిస్తుంటే రాక్షసుల మాదిరి రాష్ట్రాన్ని అతలాకుతలం చేయాలని, శాంతిభద్రతల సమస్య సృష్టించి ప్రజలకు ఇబ్బందులు కలిగించాలని రకరకాల విన్యాసాలు చేస్తున్నారు. నేరాలు, ఘోరాలు చేసే వారికి అండగా ఉంటున్నారు. ఇలాంటి వారికి మద్దతిస్తున్న నీకు ప్రజలెందుకు నీకు మద్దతివ్వాలి. పొగాకు క్వింటాకు రూ.12 వేలు ధర ఇస్తున్నాం. బాధ్యత లేకుండా వేల మందిని వెంటేసుకుని పొదిలి వెళ్లి హంగామా చేశారు. దేవతల రాజధాని అమరావతి వేశ్యల నగరమా? ఎంత కొవ్వెక్కితే ఇలాంటి మాటలు వస్తాయి.? అమరావతిపై చేసిన మురికి వ్యాఖ్యలను పక్కదారి పట్టించేందుకే పొదిలి వెళ్లి గొడవలు చేశారు. అక్కడ మహిళలపై రాళ్లదాడి చేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోను. ప్రజల భద్రత విషయంలో రాజీపడను. రౌడీయిజం చేసి పెత్తనం చేయాలంటే ఆటలు సాగనివ్వను. ఇప్పటివరకూ నా మంచితనం చూశారు. ఇకపై ఉపేక్షించను అని సీఎం చంద్రబాబు తీవ్రంగా హెచ్చరించారు.

## కూటమి ఏడాది పాలన వేడుక

# వాయిదా

- చంద్రబాబు అనూహ్య నిర్ణయం
- అహ్మదాబాద్ విమాన ప్రమాదం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకుంది. 133 మంది ప్రయాణీకులు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రాథమికంగా సమాచారం అందుతోంది. ఇందులో విదేశీయులు ఉన్నారు. ఘటన చోటు చేసుకున్న వెంటనే కేంద్రం అప్రమత్తం అయింది. సహాయక చర్యలు ముమ్మరం చేసింది. ఈ ఘటన పైన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న ఈ రోజున ప్రధాన కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. విమాన ప్రమాదం కారణంగా చంద్రబాబు అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన పైన ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. పెద్ద సంఖ్యలో ప్రయాణీకులు ప్రాణాలు కోల్పోవటం పైన విచారం వ్యక్తం చేసారు. నేటితో కూటమి ప్రభుత్వం కొలువు తీరి ఏడాది పూర్తవుతున్న వేళ .. ఈ సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో సభను ఏర్పాటు చేసారు. కాగా, విమాన ప్రమాదం కారణంగా కూటమి ప్రభుత్వ సంవత్సర పాలన విజయోత్సవ సభ రేపటికి వాయిదా వేసారు. కొద్దిసేపటి క్రితం సీఎం నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించాలని ప్రభు త్వ నిర్ణయించింది. ఈ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు సీఎం చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమానం ప్రమాదంతో షాక్‌కు గురైనట్లు సీఎం తెలిపారు. చనిపోయిన ప్రయాణికుల కుటుంబాలకు, సిబ్బంది కుటుంబాలకు, స్థానిక ప్రజల్లో చనిపోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలువుతూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. అదే విధంగా విమాన ప్రమాదంపై మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఎయిర్ ఇండియా లండన్‌కు చెందిన బోయింగ్ డ్రీమ్ లైనర్ విషాదకరమైన ప్రమాదంతో దిగ్భ్రాంతికి గురైనట్లు తెలిపారు. ఈ ఘటనపై మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో చనిపోయిన మృతుల కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేశారు. ఈ సంఘటనలో మరణించిన వారి ఆత్మ శాంతి కోసం ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కేంద్రానికి మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# దక్షిణ మధ్య రైల్వే పరిధి కుదింపు

- డివిజన్ల విభజన, ఆదాయం వంటి వివరాలతో నివేదిక
- తెలుగు రాష్ట్రాల డివిజన్ల సరిహద్దులు ఖరారు
- దక్షిణ కోస్తా జోన్‌లో 4 రైల్వే డివిజన్‌లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు రాష్ట్రాల కేంద్రంగా రైల్వే శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. విశాఖ రైల్వే జోన్ పరిధి పైన స్పష్టత వచ్చింది. దీంతో, దక్షిణ మధ్య రైల్వే పరిధి కుదింపు పైన అధికారికంగా నిర్ణయం వెల్లడించేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు రైల్వే అధికారులు దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధి వునర్విభజన పైన కీలక ప్రతిపాదనలు సమర్పించారు. డివిజన్ల విభజన, సరిహద్దుల్లో మార్పులు, ఆదాయంతో పాటు రైళ్ల నిర్వహణ వివరాలతో కూడిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రైల్వే బోర్డుకు నివేదించారు. తెలుగు రాష్ట్రాల్లో డివిజన్ల సరిహద్దుల ఖరారు ప్రక్రియ తుది దశకు చేరింది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ప్రక్రియలో భాగంగా దక్షిణ కోస్తా జోన్‌కు రైల్వేబోర్డు కొద్దిరోజుల క్రితం జనరల్ మేనేజర్ (జీఎం)ను నియమించింది. త్వరలో మరో 3 అధికారులనూ నామినేట్ చేయనున్నట్లు తెలిసింది. ప్రస్తుత, కొత్తగా ఏర్పడే జోన్‌ల సరిహద్దులు ఎలా నిర్ణయించాలి, ఆదాయాన్ని ఎలా పంపిణీ చేయాలి అనే విషయాలను ఆ అధికారులు బృందం నిర్ణయించనుంది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్‌ను) రైల్వే అధికారులు గోప్యంగా ఉంచుతున్నారు. పార్లమెంట్ అస్యూరెన్స్ కమిటీకి సమర్పించగా.. అందులో దక్షిణ మధ్య రైల్వే పంపిన నోట్‌లో రాయగడ డివిజన్ పరిధి, విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా జోన్ ఏర్పాటు అనే వివరాలు మాత్రమే ఉన్నట్లుగా తెలిసింది. భువనేశ్వర్ కేంద్రంగా ఉన్న ఈస్ట్‌కోస్ట్ రైల్వే జోన్‌లో రాయగడ డివిజన్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు గతంలోనే ప్రకటించారు. ఈ డివిజన్ పరిధిలోకి ఏపీ ఉత్తరాంధ్రలోని కొన్ని ప్రాంతాలు రాను న్నాయి. కాగా, దక్షిణమధ్య రైల్వే జోన్‌లో ప్రస్తుతం 6 డివిజన్లు ఉన్నాయి. వునర్విభజన నేపథ్ యంలో డివిజన్ల సరిహద్దుల్లో మార్పులు, చేర్పులు జరిగే అవకాశాలున్నట్లు కనిపిస్తున్నాయి. ఆ ప్రకారం వునర్విభజన తర్వాత దక్షిణ మధ్య రైల్వే పరిధిలో సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ రైల్వే డివిజన్లు ఉంటాయి. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఇప్పుడున్న గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లు దక్షిణ కోస్తా జోన్‌లోకి వెళతాయి. ఈ మూడింటితో పాటు విశాఖ కేంద్రంగా రైల్వే డివిజన్ ఏర్పాటుచేస్తారు. దీంతో దక్షిణ కోస్తా జోన్‌లో 4 రైల్వే డివిజన్లు ఏర్పాటవుతాయి. ఈ మేరకు తుది నిర్ణయం తరువాత అధికారికంగా నోటిఫికేషన్ విడుదల కానుంది.

# ఏపీ రైతులకు గుడ్ న్యూస్

## కందిపప్పు సేకరణ గడువు పొడగింపు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర రైతులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. కందిపప్పు సేకరణ గడువును పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. కందిపప్పు సేకరణను మరో 15 రోజులకు పొడిగింపుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుపుతూ.. ఈ నిర్ణయంలో త్వరితగతిన సహకరించి రైతులకు ఎంతో ఉపయోగపడేలా చర్యలు తీసుకున్నందుకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్కు కేంద్రమంత్రి రామ్మోహన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**కేంద్రమంత్రి ట్వీట్ ఇదే..**

ఆంధ్రప్రదేశ్ రైతులకు శుభవార్త. కందిపప్పు సేకరణ గడువుపై మన ప్రభుత్వ అభ్యర్థనను పరిశీలించి ఖరీఫ్ 202425 కాలానికి కంది పప్పు సేకరణ గడువును కేంద్రం మరో 15 రోజులు పొడిగించింది. సేకరణ పరిమితి 95,620 మెట్రిక్ టన్నులుగా జూన్ 26 వరకు రైతుల నుంచి కంది పప్పు మద్దతు ధరపై సేకరిస్తారు. ఈ నిర్ణయంలో త్వరితగతిన సహకరించి రైతులకు ఎంతో ఉపయోగపడేలాగా చర్యలు తీసుకున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు మా ప్రత్యేక ధన్యవాదాలు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, ఎన్డీఏ ప్రభుత్వం మన రైతుల సంక్షేమం కోసం గ్రామీణ ప్రాంతా అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తోంది అంటూ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ట్వీట్ చేశారు.

# ఏడాదిలో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం ప్రారంభించాం

- మోదీ, చంద్రబాబు,పవన్ నాయకత్వంలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్
- గడచిన పదేళ్లలో రాని పెట్టుబడులు ఏడాదిలో తీసుకువచ్చాం
- దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం
- బాబు సూపర్ సిక్స్‌లో తల్లికి వందనం హామీ నిలబెట్టుకున్నాం
- ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం
- సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దుల బండి
- ప్రజల ఆశలు నెరవేర్చే బాధ్యత మాపై ఉంది
- కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దుల బండి అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కూటమి పాలన ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ఉండవల్లి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రజలు, ప్రజాస్వామ్యం గెలిచి ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తిచేసుకుంటున్నాం. సుపరిపాలనలో తొలి అడుగు పడింది. విధ్వంస పాలన నుంచి ఏకంగా వికాసం వైపు మన ప్రభుత్వం ప్రయాణం ప్రారంభించింది. కేంద్రంలో ప్రధానమంత్రి గారు, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. ఉద్యోగాల విషయంలో మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు ప్రజా ప్రభుత్వం భర్తీ చేస్తోంది. డీఎస్సీని ఎట్టిపరిస్థితుల్లో ఆపాలని ప్రతిపక్ష పార్టీ సుమారు 24 కేసులు వేసింది. ఈ రోజుతో 24వ కేసు కూడా సుప్రీంకోర్టులో డిస్మిస్ అయింది. అవన్నీ తట్టుకుని డీఎస్సీ ప్రక్రియను పూర్తిచేస్తున్నాం.

**గడచిన పదేళ్లలో రాని పెట్టుబడులు ఏడాదిలో తీసుకువచ్చాం**

గడచిన పదేళ్లలో రానిపెట్టుబడులు ఈ సంవత్సరంలో తీసుకురావడం జరిగింది. రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. ఇవన్నీ వివిధ దశల్లో ఉన్నాయి. డొమెస్టిక్ ఇన్వెస్ట్ మెంట్స్ లో ఏపీ భారతదేశంలోనే నెంబర్ వన్ గా ఉంది. 16శాతం పెట్టుబడులు ఏపీకి వచ్చాయి. ఇందులో భాగంగా టీసీఎస్, ఎల్జీ, ఎన్టీపీసీ గ్రీన్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్, రిలయన్స్ రెన్యూ పవర్ లాంటి సంస్థలు ఈ రోజు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. డబుల్ ఇంజన్ సర్కార్ ఉంది కనుకనే విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడుకోగలిగాం. రైల్వేజోన్ సాధించాం. అంతేకాకుండా భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి.

**దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం**

ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం. వృద్ధులకు రూ.వెయ్యి పెంచి రూ.4వేలు అందిస్తున్నాం. వికలాంగులకు రూ.3వేలు పెంచి రూ.6వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి ప్రతినెలా రూ.15వేలు అందిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా 203 అన్నా క్యాంటీన్లు తిరిగి ప్రారంభించడం జరిగింది. ఆగష్టు 15 నుంచి ఉచిత బస్సు పథకం కూడా అమలుచేస్తున్నాం. దీపం పథకం ద్వారా ఇప్పటికే 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ప్రజా ప్రభుత్వం తెలుగింటి ఆడపడుచులకు అందించడం జరిగింది. గ్యాస్ పథకంలో సవరణలు తీసుకువచ్చి సదరు నగదును మహిళల బ్యాంక్ అకౌంట్లకే నేరుగా బదిలీ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

**బాబు సూపర్ సిక్స్ లో తల్లికి వందనం హామీ నిలబెట్టుకున్నాం**

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందనం హామీ నిలబెట్టుకుంటున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలుచేస్తామని చెప్పాం. హామీ ఇచ్చిన విధంగా జీవో విడుదల చేయడం జరిగింది. ఈ రోజు నుంచి నగదు తల్లుల అకౌంట్లలో జమచేయడం జరుగుతుంది. రూ.13వేలు తల్లుల అకౌంట్లలో పడతాయి. రూ.2వేలు పాఠశాలల్లో మెయింటెన్స్ గ్రాంట్ కింద ఖర్చు చేయడం జరుగుతుంది. తల్లికి వందనం కింద దాదావు 60శాతం కుటుంబాలు ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది పిల్లలు ఉన్నారు. వారికి ఇద్దరుంటే రూ.26వేలు, ముగ్గురుంటే రూ.39వేలు వస్తాయి. వారి అకౌంట్లలోనే నగదు జమచేయడం జరుగుతుంది. బాబు సూపర్ సిక్స్ లో మరొక హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవడం జరిగింది.



**సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దుల బండి**

దేశంలో ఎవరూ చేయని విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజాప్రభుత్వం చేపట్టడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి నేతృత్వంలో సంక్షేమం, అభివృద్ధి అనేది ఈ ప్రభుత్వానికి జోడెద్దుల బండి. మాకు చాలా క్లియర్ మాండేట్ ఇచ్చారు. ఓ వైపు ఉద్యోగాలు, ఉపాధి, అభివృద్ధితో పాటు సంక్షేమం కూడా చేస్తూ.. ప్రజలు ఏ ఆశతో కూటమికి 94శాతం సీట్లు ఇచ్చి గెలిపించారో ఆ ఆశలు నెరవేర్చే బాధ్యత మాపై ఉందన్నారు.

# భారీ వర్షాలు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఆవరించి ఉందని విశాఖపట్నంలోని వాతావరణ కేంద్రం గురువారం వెల్లడించింది. అలాగే ఉత్తర కోస్తా, దక్షిణ ఓడిశాలో ప్రసుత్తం ఉపరితల ఆవర్తనం విస్తరించిందని తెలిపింది. ఈ ప్రభావం కారణంగా రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది.

అలాగే కోస్తా ఆంధ్రాలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడతాయని చెప్పింది. కొన్ని చోట్ల ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందంది. ఈ సమయంలో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వివరించింది. ఈ నేపథ్యంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని విశాఖపట్నంలోని వాతావరణ శాఖ సూచించింది. మరో వైపు అనుకున్న సమయానికంటే ముందే నైరుతి రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల్లోకి ప్రవేశించాయి. దీంతో ఇప్పటికే విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇంకోవైపు కొన్ని ప్రాంతాల్లో ఎండలు మండిపోతున్నాయి. అయితే ఉపరితల ఆవర్తనం ఆవరించి ఉండడంతో.. రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడనున్నాయి.

# ఏడాది విజయంపై జనసేన వీడియో విడుదల

- డిప్యూటీ సీఎంగా ఏడాది పూర్తి చేసుకున్న పవన్
- ఏడాది విజయాలపై 'జనసేన' ప్రత్యేక వీడియో విడుదల
- సోషల్ మీడియా ట్రెండ్‌తో చర్చనీయాంశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాత్ర రోజు రోజుకీ మరింత బలంగా, ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించుకుంటూ ముందుకు సాగుతోంది. డిప్యూటీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి గురువారంతో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జనసేన పార్టీ ఓ ఆసక్తికరమైన ప్రత్యేక వీడియో సోషల్ మీడియాలో విడుదల చేసింది. కొణిదెల పవన్ కల్యాణ్ అనే నేను అనే వ్యాఖ్యతో ప్రారంభమయ్యే ఈ వీడియో ప్రస్తుతం పార్టీ శ్రేణుల్లో ఆసక్తికర చర్చనీయాంశంగా మారింది.

**జనసేన పాలనలో సాధించిన విజయాలు:** ఈ వీడియోలో పవన్ కల్యాణ్ నాయకత్వంలో గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను హైలైట్ చేశారు. ముఖ్యంగా ప్రతి ఇంటికీ మంచినీటి పంపిణీ, 55 గిరిజన గ్రామాలకు 39 కిలోమీటర్లు రోడ్లు వేయడం, కుంకీ ఏనుగులను కర్ణాటక నుంచి ఆంధ్రాకి తీసుకురావడం, ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లకు సేఫ్టీ కిట్స్ అందించడం వంటి తదితర అంశాలను స్టేటస్ వీడియోలో చూపించారు.

**రాజకీయ ప్రస్థానంలో గేమ్ ఛేంజర్గా పవన్:** పార్టీ శ్రేణుల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతున్న ఈ ప్రత్యేక వీడియో, పవన్ ఒక సాధారణ రాజకీయ నేత స్థాయి నుంచి గేమ్ ఛేంజర్‌గా ఎలా ఎదిగారో కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది. పిఠాపురంలో ఆయన సాధించిన తొలి ఎన్నికల విజయం ఆ ప్రాంతంలో పార్టీకి 100 శాతం స్ట్రైక్ రేట్ అందించిన తీరు, ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రను ఆయన తిరగరాసిన విధానం వంటి అంశాలను వీడియోలో ప్రముఖంగా ప్రస్తావించారు. పవన్ కల్యాణ్ సహనం, పట్టుదల, వ్యూహాత్మక పొత్తుల ద్వారా జనసేనను రాష్ట్ర రాజకీయాల్లో అగ్రస్థానానికి చేర్చినట్లు వివరించారు. పార్టీ శ్రేణులకు స్ఫూర్తి ప్రజలకు భరోసా: ఈ వీడియో ద్వారా జనసేన పార్టీ తన శ్రేణులకు ఒక కొత్త ఉత్సాహాన్ని అందించడమే కాక, రాష్ట్ర ప్రజలకు తమ పాలన లక్ష్యాలను మరోసారి గుర్తు చేసింది. రాష్ట్ర అభివృద్ధికి, పారదర్శక పాలనకు తమ పార్టీ కట్టుబడి ఉందని ప్రజలకు గుర్తు చేయడమే లక్ష్యమని జనసేన పార్టీలు తెలిపాయి. పవన్ కల్యాణ్ ఇచ్చిన మాటను ఎలా నిలబెట్టుకున్నారో వీడియోలోని అంశాలతో వ్యాఖ్యాతలు చూశారు. సంకీర్ణ రాజకీయాల్లో తలెత్తే అంతర్గత విభేదాలను చాకచక్యంగా పరిష్కరిస్తూ, ఆయన ప్రదర్శించిన రాజకీయ జాతీయ పరిణతి ప్రధాని నరేంద్ర మోదీ వంటివారు, నటీనటుల ప్రశంసలు సైతం అందుకున్న విషయాలు చర్చనీయాంశం అయ్యాయి.ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు..: వచ్చే సంవత్సరాల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు పవన్ కల్యాణ్ కార్యాచరణ రూపొందించినట్లు జనసేన పార్టీ అధిష్టానవర్గాలు చెబుతున్నారు.



# రేషన్ షాపుల్లో నో స్టాక్

● సన్నబియ్యం ఎఫెక్ట్ ● రేషన్ దుకాణాల వద్ద నోస్టాక్ బోర్డులు
● చక్కర్లు కొడుతున్న కార్డుదారులు
● సన్నబియ్యం కోసం ఎదురుచూపులు

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః రేషన్ దుకాణాల వద్ద నోస్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. 3 నెలల కోటాను ఒకేసారి ఇస్తుండడంతో వారం, పది రోజులుగా రద్దీగా, క్యూ లైన్లతో ఉన్న రేషన్షాపులు కొన్నిచోట్ల స్టాక్ లేకపోవడంతో ఖాళీగా ఉండగా, మరికొన్ని చోట్ల డీలర్లు మూసి ఉంచారు. తెలంగాణలోని పలు జిల్లాలతో పాటు హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో నగర శివారు ప్రాంతాల్లోనూ పలు చోట్ల రేషన్ షాపుల్లో స్టాక్ లేకపోవడంతో మూసి ఉంచారని స్థానికులు వాపోతున్నారు. పోర్టబిలిటీ ఉండడంతో ఇతర ప్రాంతాల్లో ఉన్న రేషన్ షాపులకు వెళ్లినా అక్కడ సైతం స్టాక్ లేదని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. స్టాక్ ఉన్నప్పుడు రద్దీగా ఉందని తిరిగొచ్చి, రెండు రోజుల తర్వాత వెళ్తే స్టాక్ లేదని చెబుతున్నారని వాపోతున్నారు. ప్రభుత్వం గత ఏప్రిల్ నెల నుంచే సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో లబ్ధిదారులందరూ షాపులకు క్యూ కట్టారు. దీనికి తోడు జూన్ నెలలోనే ఒకేసారి 3 నెలల బియ్యం ఇస్తుండడంతో సరుకులు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. వందల సంఖ్యలో ఉన్న రేషన్ షాపులకు సరిపడా స్టాక్ చేరవేయాలంటే 2–3 రోజుల సమయం పడుతుందని, అప్పటి వరకు కొన్ని షాపుల్లో నో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారని పౌరసరఫరాల శాఖ అధికారి ఒకరు తెలిపారు. కాగా, ప్రతి నెలా రేషన్ బియ్యం పంపిణీ 15వ తేదీ వరకు ఉండగా, జూన్ నెలలో మాత్రం 30వ తేదీ వరకు ఇవ్వాలని పౌర సరఫరాల శాఖ నిర్ణయించింది. గోదాంల నుంచి రేషన్ షాపులకు బియ్యాన్ని చేరవేయాలంటే కొంత సమయం పడుతుందని పేర్కొంది. రేషన్ డీలర్లు, ఆయా సర్కిల్ ఏఎస్ఓలు ఇచ్చే సమాచారం మేరకు వెంటనే స్టాక్కు పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు

# దేవుడి భూములు కబ్జా చేస్తే పీడీ యాక్ట్ పెడతాం

● చెంగిచెర్ల దేవుడి మాన్యాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి సురేఖ ● ఎండోమెంట్ ల్యాండ్‌లకు ఫెన్సింగ్ వేయించి పరిరక్షించాలని అధికారులకు ఆదేశం ● రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హెచ్చరిక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో దేవాదాయ శాఖకు సంబంధించిన భూమిని కబ్జా చేసేవారిపై పీడీ యాక్టులు పెడతామని, అసలు దేవాదాయ శాఖకు చెందిన భూములు కబ్జా కాకుండా చూస్తామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. దేవుడి భూములు పరిరక్షించడమే తమ ప్రభుత్వ ధ్యేయం అని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి దేవుడి భూములు కాపాడుతున్నట్టు సురేఖ వివరించారు. గురువారం మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్లలో దేవాదాయ శాఖ భూమి అన్యాక్రాంతం అవుతున్నాయన్న ఫిర్యాదు మేరకు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ... మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 33/8 లో 10.33 ఎకరాలు, సర్వే నెంబరు 33/9 లో 13 ఎకరాలు, సర్వే నెంబరు 33/10 లో 6.33 ఎకరాల చొప్పున మొత్తం 30.28 ఎకరాల భూమిని 1968 లో టీఎల్పీ చారిటబుల్ ట్రస్ట్ కు భూ పట్టదారులైన తోటకూర ఎల్లయ్య యాదవ్, రామయ్య చౌదరి తదితరుల ద్వారా... సీలింగ్ యాక్ట్ నిబంధనల మేరకు సదరు భూమిని 1976 సంవత్సరంలో దేవాదాయ శాఖకు అప్పగించారని తెలిపారు. అప్పటి నుంచి ఈ భూమి దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నదని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ భూమిని కాపాడుతూ వచ్చాయన్నారు. అయితే, ఈ భూములను కబ్జా చేసేందుకు కొంతమంది పని చేస్తున్నారని మంత్రి ఆగ్రహించారు. దేవాదాయ శాఖ భూములు కబ్జాకు పాల్పడిందే ఎవరైనా సరే వదిలే ప్రసక్తే లేదని మంత్రి సురేఖ హెచ్చరించారు. అయినా, భూములను స్వాధీనం చేసుకొని కబ్జా దారులపై పీడీ యాక్ట్ పెడుతామని హెచ్చరించారు. మంత్రి వెంట పర్యటించిన వారిలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కీసర ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, మేడిపల్లి తహసీల్దారు హసీనా, దేవాదాయ శాఖ సర్వేయర్లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవాదాయ శాఖ అధికారులు ఈ భూములు పరిరక్షించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. చెంగిచెర్ల భూములు, 1976లో టీఎల్పీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దేవాదాయ శాఖకు దక్కాయని గుర్తు చేశారు. అయితే, వీటిని కొంతమంది ప్రయివేటు వ్యక్తులు కబ్జా చేసి విల్లాల నిర్మాణాలు చేపడుతున్నట్టు తమకు ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక ఎమ్మార్వోతో కలసి కొంతమంది నకిలీ సర్వే చేయించి అక్రమంగా సొంతం చేసుకునే ప్రయత్నం చేసినట్టు వివరించారు. కాగా, తాజాగా ఏడీ సర్వే చేయించగా ఈ భూములన్నీ దేవాదాయ శాఖకు చెందిన భూములుగా తేలినట్టు మంత్రి సురేఖ చెప్పుకొచ్చారు. అయితే, ఈ కబ్జా అంశం, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, జంగయ్య యాదవ్... వరంగల్ వెళ్తున్న మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకొచ్చారన్నారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి కొండా సురేఖ వెనువెంటనే రెవెన్యూ, దేవాదాయ, పోలీసు అధికారులను పిలిపించి తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్తోనూ ఫోన్లో మాట్లాడారు. దేవాదాయ శాఖకి చెందిన ఈ 30 ఎకరాల భూములను రక్షించి బార్ కోడ్ చేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**గత ప్రభుత్వంలో దేవుడి భూములపై నిర్లక్ష్యం :** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేవుడి భూములపై నిర్లక్ష్యం కొనసాగింది. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో ఆలయ భూములపై ఫోకస్ పెట్టింది. ఎక్కడెక్కడ భూములున్నాయో... ఎన్ని వేల ఎకరాలు ఉన్నాయో... అన్యాక్రాంతమైన జాగలెన్నో... అనే లెక్కలు తీశారు. రాష్ట్రంలో వివిధ ఆలయాల పరిధిలో మొత్తం 91,827 ఎకరాలున్నట్టు ఎండోమెంట్ గుర్తించింది. అందులో 25 వేల ఎకరాలు కబ్జా అయినట్టు నిర్ధారించింది. మరో 6 వేల ఎకరాలు ఇతర రాష్ట్రాల పరిధిలో ఉన్నట్టు తేలిందని దేవాదాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

## మొక్కలు నాటిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇటీవలే మరణించిన పద్మశ్రీ వనజీవి రామయ్య ను స్ఫూర్తి గా తీసుకొని వాశ్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ ప్రజాపతి ఒక సంవత్సరంలో లక్షమొక్కలు నాటాలనే సంకల్పం తీసుకున్నారు. ఈ లక్ష మొక్కల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారిక నివాసంలో మొదటి మొక్కను నాటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు మొదటి మొక్కను నాటిన మంత్రి గారు తన స్వంత నియోజక వర్గమైన ధర్మపురి నుండి మొక్కలు నాటే కార్యక్రమాన్ని కొనసాగించాలని నరేష్ ప్రజాపతి గారిని కోరారు. బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్వాటర్స్ లో జరిగిన ఈ కార్యక్రమంలో కవి గాయకులు మిట్టపల్లి సురేందర్ వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త జిఆర్కే రెడ్డి, గాజుల రవికుమార్ ఎడ్యుజోన్ సీఈఓ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే చదివించాలి

● ప్రైవేట్ పాఠశాల ఆర్భాటాలకు మనం లోనుకావద్దు ● ఈ పాఠశాలలో చదివిస్తే నామూషి అని ఫీల్ కావద్దు
● నేను, కలెక్టర్ ప్రభుత్వ బడుల్లోనే చదువుకున్నాం ● తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలి : మంత్రి పొన్నం



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ప్రైవేటు పాఠశాలల ఆర్భాటాలకు లోనుకావద్దని, ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చదివించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నాకు చాలా సంతోషంగా ఉంది..తెలంగాణ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ,గురుకులాల్లో , కాలేజీల్లో చదువుతున్న వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు..

హుస్నాబాద్ నియోజకవర్గం రేగొండ గ్రామంలో గతంలో మూతపడిన ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను తిరిగి పునఃప్రారంభించిన మంత్రి పొన్నం. వేసవి సెలవుల అనంతరం అనంతరం తిరిగి పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో మొదటిరోజు పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు పూలు చల్లి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత యూనిఫాం, పుస్తకాలు ,బ్యాగ్ లు అందజేసిన మంత్రి పొన్నం. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్,డీఈవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఈవో, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు,ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మంత్రి పొన్నం మాట్లాడారు. రేపు మీరే ఐఏఎస్,ఐపీఎస్ ఇతర ఉన్నత ఉద్యోగులు అవుతారు పిల్లల భవిష్యత్తును ఇక్కడ నుండే ప్రారంభించాలి. ఉపాధ్యాయులు మంచి చదువు చదివిస్తే మిగతా పిల్లలు కూడా ఇక్కడ చేరాలి. నాలుగు సంవత్సరాలుగా మూతపడిన పాఠశాల తిరిగి ఈరోజు పునః ప్రారంభం చేసుకున్నందుకు సంతోషంగా ఉంది. అన్ని అర్హతలు ఉండి అధ్యాపకులు ఉండి పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతారా అనే నాముషి గా ఉండదు.. నేను ,కలెక్టర్ అందరం ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకొని వచ్చాం. ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖ మంత్రి. ఏ గ్రామంలో అయినా ప్రభుత్వ పాఠశాలల్లో ఇబ్బందులు ఉంటే ఆ గ్రామ పెద్ద మనుషులు ప్రైవేట్ స్కూల్ బస్సులు ఆ గ్రామానికి రాకుండా ఆ ఊరు పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి..అందుకు గ్రామస్తులు కృషి చేయాలి. పిల్లలను ప్రోత్సహించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటే వారికి అభినందిస్తం. తరగతి గదుల నిర్మాణం , బాత్రూం ల నిర్మాణం వెంటనే చేపట్టాలి..

వారం పది రోజుల్లో మళ్ళీ ఈ పాఠశాల కు వస్తా. విద్యాబోధన,భోజనం ,బాత్రూం,క్లాస్ రూమ్ ఎలా ఉందో చూస్తా. ప్రైవేట్ పాఠశాల ఆర్భాటాలకు మనం లోనుకవద్దు.. ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే నాముషి అని ఫీల్ కావద్దు. నాకు చాలా సంతోషంగా ఉంది. నేను ఏరువాక సందర్భంగా వ్యవసాయాన్ని ప్రారంభం చేసుకున్నాం..ఈరోజు విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా పాఠశాలలు ప్రారంభం చేసుకుంటున్నాం. ఉపాధ్యాయులకు ,విద్యార్థులకు శుభాకంక్షలు.

తల్లిదండ్రులకు గ్రామస్థులకు అభినందనలు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా రేగొండ గ్రామం గురించి చర్చించుకోవాలి.. ఈరోజు ఒక పాఠశాల ప్రారంభం చేసుకుంటున్నందుకు శుభాకాంక్షలు. రేగొండ గ్రామం అక్కన్నపేట లో ఆరోజు కలపడం తప్పే.. అక్కన్న పేట ఎంత దూరం..హుస్నాబాద్ ఎంత దగ్గర ఉంది. రేగొండ గ్రామాన్ని హుస్నాబాద్ లో కలువుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో దూకుడు పెంచిన సిట్

● నాలుగోసారి ప్రణీత్‌రావును విచారించనున్న సిట్
● రేపు ప్రభాకర్‌రావుతో కలిపి మరోసారి ప్రణీత్‌రావును ప్రశ్నించనున్న సిట్




తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్) దర్యాప్తు మరింత వేగంగా సాగుతోంది. ఇప్పటికే అనేకమంది అధికారులను విచారించిన సిట్, ఈ కేసులో కీలకంగా భావిస్తున్న మాజీ ఎస్ఆర్ఎస్ అధికారి ప్రణీతరావు, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావులను విచారణకు పిలిచింది. నేడు ప్రణీతరావు, రేవు ప్రభాకర్ రావు హాజరుకావాలని సిట్ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో అత్యంత సంచలనంగా మారిన అంశం.. రెండు టెరాబైట్ల హార్డ్ డిస్కు ధ్వంసం వ్యవహారం. ఫోన్ ట్యాపింగ్కు సంబంధించిన కీలకమైన డేటా ఉన్న ఈ హార్డ్ డిస్కును ప్రణీతరావే ధ్వంసం చేశారని సిట్ అనుమానిస్తోంది. ఆమె ఈ హార్డ్ డిస్కును నాశనం చేసి, వాటిని మూసీ నదిలో పడేసినట్లు ఆధారాలు లభించాయి. విచారణలో ఆమెకు సంబంధించి మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.అలాగే, ఈ చర్య వెనుక ప్రభాకర్ రావు ప్రమేయం ఉందని సిట్ అనుమానిస్తోంది. అయితే, ప్రభాకర్ రావు మాత్రం తాను పదవి నుంచి రాజీనామా చేసి వెళ్లిపోయిన తరువాతే హార్డ్ డిస్కుల ధ్వంసం జరిగిందని చెబుతున్నారు. వీరి మధ్య ఎదురు ఆరోపణలు, వివరణలతో కేసు మరింత మలుపు తిరిగింది. ఇప్పుడు దర్యాప్తు అధికారుల దృష్టి మూడు కీలక అంశాలపై ఉంది.. హార్డ్ డిస్కును ధ్వంసం చేయాలని ఆదేశించినది ఎవరు? ఈ నిర్ణయం వెనుక ఉద్దేశ్యం ఏమిటి? ధ్వంసమైన డేటాలో ఏమి ఉండేది? ఈ ప్రశ్నలకు సమాధానాలు దొరికితే, ఈ కేసు వెలుగు చూసే విధానం పూర్తిగా మారే అవకాశం ఉంది.

# భారీ వర్షాలు వరదలపై అప్రమత్తంగా ఉండాలి

● వరద నిర్వహణకు హైదరాబాద్ తరహాలోనే జిల్లాల్లో ఏర్పాట్లు ● ప్రకృతి విపత్తుల విభాగం బలోపేతానికి ఉన్నత స్థాయి కమిటీ
● వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం ● నష్టం జరిగాక కాదు.. నష్టం జరగకముందే స్పందించాలి
● రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణ కంటే ఎక్కువ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ( ఐఎండీ) హెచ్చరికల నేపథ్యంలో గోదావరి కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వీలైనంతవరకు ప్రాణ , ఆస్తి, ఆర్థిక నష్టం జరగకుండా ఇప్పటి నుండే పకడ్బందీ చర్యలు తీసుకొంటూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి , కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లతో గురువారం నాడు సచివాలయంలోని తన ఛాంబర్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగిన తర్వాత స్పందించేదానికంటే నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తరహాలోనే రాష్ట్ర స్థాయిలో ప్రధానంగా వరద ప్రభావిత ప్రాంతాలలో చేపట్టవలసిన చర్యలు, విపత్తుల నిర్వహణా విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమీషనర్ , అగ్నిమాపక డిజీ, విపత్తుల నిర్వహణ కమీషనర్ , కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్ , నీటిపారుదల, ఆర్ బి, ఆరోగ్య శాఖల కమీషనర్లతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని , ఈ కమిటీ వారం రోజుల్లో నివేదిక ఇస్తుందని కమిటీ నివేదిక ప్రకారం చర్యలు చేపడతామని తెలిపారు. ఈ ఏడాది వర్షాకాల సీజన్ అనుకున్నదానికంటే 15 రోజుల ముందుగానే వచ్చిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, అన్ని విభాగాలతో సమన్వయం చేసుకొని ప్రకృతి వైపరీత్యాల ప్రభావం వీలైనంతవరకు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్, కంట్రోల్ సెంటర్ కు, నిర్వహణ ముందస్తు హెచ్చరికల కోసం అవసరమైన యూజర్ ఐడీలను ఇవ్వాలని , గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఆయా జిల్లాల్లో పరిస్థితులను బట్టి వరదల కార్యాచరణ ప్రణాళికలను ఈనెల 30వ తేదీలోగా తయారు చేసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆపద మిత్ర వాలంటీర్స్, (అగ్నిమాపక మరియు విపత్తు నిర్వహణ శాఖ, మరియు ప్రత్యేక పోలీస్ విభాగంలోని సహాయంతో తో సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వరద నియంత్రణ కట్టలు, చిన్న–మధ్య తరహా కాల్వలు, వర్షపు నీటి డ్రెయిన్లు మొదలైన వాటిని పరిశీలించి మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ప్రతి మండలానికి వరద ప్రతిస్పందన ప్రణాళిక సిద్ధం చేయాలి ఇందులో ఖాళీ చేయుటకు మార్గాలు, రిలీఫ్ క్యాంపుల ప్రదేశాలు, సంప్రదించవలసిన నెంబర్లు మొదలైనవి ఉండాలన్నారు. బోట్లు, లైఫ్ జాకెట్లు, అత్యవసర మరియు పొడి ఆహార కిట్లు ముందే సిద్ధంగా ఉంచాలి.ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ మరియు ఆరోగ్య శాఖల సామన్యంతో పనిచేయాలని కంట్రోల్ రూములు ప్రారంభించాలని అత్యధిక ప్రమాద ప్రాంతాలలో స్థానిక రేస్క్యు బృందాలను ఏర్పాటు చేసి, వారికి ఖాళీ చేయుట, తక్షణ స్పందన చర్యలపై శిక్షణ ఇవ్వాలన్నారు. అత్యవసర సమయాలలో, వరద భద్రత పై తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలతో ప్రత్యక్షంగా సమావేశాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టంల ద్వారా అవగాహన కల్పించాలన్నారు.మొబైల్ వైద్య బృందాలను, అవసరమైన మందులు, నీటి శుద్ధి మాత్రలు, పారిశుద్ధ్య కిట్లు వంటివి తగిన మొత్తంలో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ కమీషనర్ హరీష్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమీషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమీషనర్ సృజన, సిపి డిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం, ఆదిలాబాద్ , భద్రాద్రి కొత్తగూడెం, జోగులాంబ గద్వాల్, ములుగు, నిర్మల్, వనపర్తి జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు నిధులు ఏవి..?

కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. గ్రామ పంచాయతీలకు నిధుల పంపిణీ అంశాన్ని మరోసారి ప్రస్తావిస్తూ ఆయన ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. గత 16 నెలలుగా రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు నిధులు అందకుండా ఉండటాన్ని హరీశ్ రావు తీవ్రంగా తప్పుపట్టారు. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యాలయాలకు చెందిన ట్రాక్టర్లను నడిపేందుకు డీజిల్ ఖర్చులూ లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు వాటి తాళాలను ఉన్నతాధికారులకు అప్పగిస్తున్నారంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ఈ విషయాన్ని ఎక్స్ (ఇటీవల ట్విటర్ గా పేరొందిన ప్లాట్ఫార్మ్) వేదికగా ప్రస్తావించిన హరీశ్ రావు, కాంగ్రెస్ పార్టీ చెప్పిన మార్పు ఇదేనా రేవంత్ రెడ్డి గారు? ఇది మార్పు కాదు, ఏ మార్పూ కాదు అంటూ ఎద్దేవా చేశారు

# రేపు ఓబీసీల పోరు బాట పుస్తక ఆవిష్కరణ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సీనియర్ ఐఏఎస్ అధికారి మధ్య ప్రదేశ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి హైకోర్ట్ న్యాయవాది పృథ్వీరాజ్ సింగ్ లు రచించిన ఓబీసీల పోరుబాట పుస్తకావిష్కరణ శనివారం హైదరాబాదులోని (సురవరం ప్రతాపరెడ్డి) హాలు తెలుగు యూనివర్సిటీలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించబడునని జన అధికార సమితి అధ్యక్షులు చేరాల నారాయణ, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి లు తెలిపారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరు భారతీయ రాష్ట్రాల్లో ఆరేళ్లపాటు పరిశోధన జరిపి ఈ దేశంలో వెనకబడిన వర్గాలు (బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారాలను ఓబీసీల పోరు బాట పుస్తకంలో సవివరంగా పొందుపర్చడం జరిగిందన్నారు. విద్యార్థి నేతలు, సామాజిక చింతన చేసే సామాజిక వేత్తలు ఇలా అనేక రంగాల వ్యక్తులతో చర్చలు జరిపారు. ఓబీసీ వర్గాలలో పెరుగుతున్న అసహనాన్ని, వాటి ఆధారంగా ఏర్పడుతున్న సామాజిక, రాజకీయ ఉద్యమాల తీరుతెన్నులను పుస్తక రచయితలు విశ్లేషించడం జరిగిందని పేర్కొన్నారు.ఓబీసీల పోరు బాట పుస్తకం తొమ్మిది విభాగాలుగా విభజించడం జరిగింది. ముఖ్యంగా కింది అంశాలపై లోతుగా అధ్యయనం చేయడం జరిగిందని,బ్రిటిష్ పాలనలో కులవృత్తులపై జరిగిన సామాజిక ఆర్థిక దోపిడీ గురించి పుస్తకంలో క్షుణ్ణంగా తెలిపారన్నారు. కాకా కలేల్కర్ కమిషన్ నుండి మండల్ కమిషన్ వరకు, న్యాయమూర్తి రోహిణి కమిషన్ వరకు జరిగిన చారిత్రక పరిణామాలు, రిజర్వేషన్, క్రీమీ లేయర్, రాజ్యాంగ న్యాయ విభాగాలపై ఉన్నత న్యాయస్థానాల తీర్పుల విశ్లేషణ ఇలాంటి విషయాలు పుస్తకంలో ఉన్నాయన్నారు. ప్రభుత్వ గణాంకాలు, అకడమిక్ అధ్యయనాలు, ఫీల్డ్ రీసెర్చ్ ద్వారా సమకాలీన ఓబీసీ స్థితిగతుల సమగ్ర విశ్లేషణతో పాటు. జై ఓబీసీ మేనిఫెస్టో నూతన రాజకీయం కోసం మార్గసూచికఈ పుస్తకంలో అత్యంత ప్రాధాన్యతగల భాగం ఓబీసీ మేనిఫెస్టో, ఇది దేశవ్యాప్తంగా ఓబీసీ నాయకులతో జరిపిన సమావేశాలు సూచనల ఫలితంగా రూపొందిన ప్రజా డిమాండ్ల సమాహారం. అన్ని రాజకీయ పార్టీలకు సమర్పించిన ఈ మేనిఫెస్టో, ఓబీసీల సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతుందన్నారు. ఈ పుస్తక రచయితల్లో ఒకరైన ప్రముఖ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలోని బసంత్ నగర్ లో అత్యంత పేద మధ్యతరగతి కుటుంబంలో జన్మించి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని దేశంలోనే అత్యున్నత సర్వీస్ అయిన ఐఏఎస్ సాధించి మధ్యప్రదేశ్ లో తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో అనేక పథకాలకు రూపకల్పన చేసి దేశంలోనే ఒక ప్రభావంతమైన ఐఏఎస్ అధికారుల్లో ఒకరుగా పేరు తెచ్చుకున్నారు. ఒక ఐఏఎస్ అధికారి గానే కాకుండా సామాజిక సేవ దృక్పథం కలిగిన మానవతావాదిగా సమాజానికి సేవలు అందిస్తున్నారని కొనియాడారు.ఆలయ ఫౌండేషన్ ని స్థాపించి తెలంగాణలో అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ వేలాది మందిని ఆదుకుంటున్నారు. అంతే కాకుండా అణగారిన వర్గాలవారికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం కోసం జన అధికార వేదికను ఏర్పాటు చేసి ఎంతో మందికి రాజకీయ అవగాహన కల్పిస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతూనే వారి ఆర్థిక స్వావలంబన కోసం బిక్కి అనే సంస్థను స్థాపించి బీసీలు వ్యాపారవేత్తలుగా ఎదగడానికి కృషి చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా రాబోయే రోజుల్లో కులగణనను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సందర్భంగా ఒక సామాజిక మార్పుకు నాంది పలకనున్న ఈ తరుణంలో ఐఏఎస్ నరహరి రాసిన





పుస్తకం పునాది వేస్తుంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు అని అన్నారు. ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, ఏపీ వైద్య ఆరోగ్య శఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, దాసోజు శ్రవణ్, టీఎస్ ఎండిసి చైర్మన్ ఇరవతి అనిల్ కుమార్, తెలంగాణ వాటర్ రిసోర్సెస్ డెవలప్మెంట్ మాజీ చైర్మన్ వి ప్రకాష్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ,అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఘంటా చక్రపాణి, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ప్రముఖ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్, జన అధికార సమితి అధ్యక్షులు చేరాల నారాయణ పద్మశాలి, బీసీ సమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యారావు లు పాల్గొంటారని తెలిపారు.కార్యక్రమంలో జనాధికార సమితి ప్రధాన కార్యదర్శి పి, కృష్ణమూర్తి, కార్యదర్శి పరికిపండ్ల సుమంత్, కోశాధికారి కీర్తి నాగార్జున, భూమన రుషి చిదిరాల బిక్కీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు మరో అరుదైన ఆహ్వానం



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు మరో అరుదైన ఆహ్వానం అందింది. ఆక్స్ఫర్డ్ ఇండియా ఫోరమ్ 2025లో ప్రసంగించేందుకు రావాలని ఆహ్వానించారు. ఈ ఫోరమ్ జూన్ 20, 21వ తేదీల్లో యూకేలోని ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో జరగనుంది. భారత అభివృద్ధికి ఫ్రంటీయర్ టెక్నాలజీస్ అనే థీమ్పై ఈ ఏడాది ఫోరమ్ దృష్టిసారించింది. భారత్లో సాంకేతికత, ఇన్నోవేషన్, సస్టైనబిలిటీని కలగలిపి ముందుకెళ్లే అంశాలపై ఈ ఫోరమ్లో చర్చ జరగనుంది. ఈ నేపథ్యంలో తన విలువైన అభిప్రాయాలను తెలియజేసేందుకు రావాలని కేటీఆర్కు ఫోరమ్ వ్యవస్థాపకుడు, చైర్పర్సన్ సిద్ధార్థ్ సెథీ ఆహ్వాన లేఖ పంపించారు. భారతదేశ అభివృద్ధికి మీరు చూపించిన మార్గదర్శకత, టెక్నాలజీ ఆధారిత పాలన, పెట్టుబడుల వృద్ధికి మీరు తీసుకున్న చర్యలు అంతర్జాతీయ వేదికపై యువతకు ప్రేరణ కలిగిస్తాయి అని ఆయన లేఖలో పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ ఆక్స్ఫర్డ్ ఇండియా ఫోరమ్లో భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు అనే ప్రధాన అంశంపై చర్చ జరగనుంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు తీసుకున్న చర్యలు, అభివృద్ధి దిశగా అమలు చేసిన పారిశ్రామిక విధానాలు, ప్రజా సేవలను మెరుగుపరచడంలో సాంకేతిక వినియోగం వంటి అంశాలపై ఆయన ప్రసంగించనున్నారు.

# మన ఆలోచన సాధన సమితి (మాస్) నూతన కమిటీ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో ప్రజలను జాగృతం చేసి చరిత్ర సృష్టిస్తామని మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు అన్నారు. మన ఆలోచన సాధన సమితి స్థాపించి ఏడాదైన సందర్భంగా రాష్ట్ర రాజధానిలో రాష్ట్ర కమిటీని ప్రకటించారు. ఈ కొత్త నాయకత్వ బృందం నిరంతరం పనిచేస్తుందని విశ్వసిస్తున్నట్లు తెలిపారు.

**నూతన కార్యవర్గం** : మన ఆలోచన సాధన సమితి మాస్ అధ్యక్షులుగా కటకం నర్సింగరావు, గౌరవ అధ్యక్షులుగా గద్దం నర్సింహా గౌడ్, దొంత ఆనందం, పూస నర్సింహా బెస్త, ఉపాధ్యక్షులు నేరెళ్ల దేవేందర్ జీ, తడక యాదగిరి పద్మశాలి, గుండ్ల ఆంజనేయులు గౌడ్, గుంటిపాటి వెంకట్ పూసల, కోరంగి దుర్గారాని రజక, క్యాతురు విద్యాసాగర్ ముదిరాజ్, పంతంగి విఠలయ్య గౌడ్, సత్య నారాయణ చారి, సంగం రామేశ్వర్ నేత, ఆమంచి అంజయ్య రజక, భరద్వాజ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శులుగా బచ్చనబోయిన శ్రీనివాసులు యాదవ్, గోద మల్లిఖార్జున్ గౌడ్, కార్యదర్శులుగా గునిగంటి చంద్రశేఖర్ గౌడ్, గౌటి రమాదేవి గంగపుత్ర, వట్టిపల్లి వెంకటేష్ రజక, పానుగంటి రవి మేరు, శ్రీ గాది కృష్ణయ్య నాయి, ఎనబోలు శ్రీనివాస్ ముదిరాజ్, మాధం పద్మజదేవి యాదవ్, పన్నీరు సత్యం పూసల, ఆలేటి యాదగిరి సాగర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నక్క కాశినాథ్ నేత, చుక్కల సత్యనారాయణ గంగపుత్ర, ప్రచార కార్యదర్శులు పెద్దపూర బ్రహ్మయ్య రజక, జక్కుల బాలరాజ్ యాదవ్, పెండెం లక్ష్మణ్ నేత, కొంపోజు నరహరి చారి, శామల యాదగిరి వంశరాజ్, అధికార ప్రతినిధులు సిలివేరు శంకర్ ప్రజాపతి, మంగిలిపల్లి శంకర్, గంగపుత్ర, ఆవుల వెంకట్ యాదవ్ సోషల్ మీడియా ఇంచార్జులు మహంకాళి సదాశివుడు, నేత యారాల ప్రకాష్ రజక,కోశాధికారులు నాంపల్లి రవి ప్రజాపతి, వడ్డేపల్లి దశరథ సాగర్, కార్యవర్గ సభ్యులుగా మారగోని సత్యనారాయణ గౌడ్, చెరుకు స్వామి నేత, మారోజు రాజు చారి, గోద లింగస్వామి గౌడ్, కస్తూరి అశోక్, చేను శ్రీనివాస్ పూసల, సంచు శ్రీనివాస్ నేత, అందెపాటి రమేష్ నాయి, తిరందాసు రమేష్ నేత, గట్టు మొగిలయ్య ముదిరాజ్, దశరథ రజక, తుమ్మరి కేశవ్ గంగపుత్ర, కాసంశెట్టి కృష్ణ, దొర్తు శ్రీనివాస్ గంగపుత్రలు నియమితులయ్యారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్**
GHMC
సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం, (KZ), GHMC, సెంట్రల్ జోన్, ఖైరతాబాద్, హైదరాబాద్
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన
నిట్ నెం.16/SE(KZ)/GHMC/TA12025-26, తేది: 11-06-2025
క్రమ సంఖ్య: 1. పని పేరు: మొత్తం పనుల సంఖ్య: 1. సర్కిల్ 17, పెయింటింగ్-1. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 123.00 లక్షలు. బిడ్స్ సమర్పించుటకు ప్రారంభ తేది మరియు సమయం : 13-06-2025 మ॥ 3.00 గం॥లకు. బిడ్స్ సమర్పించుటకు ముగింపు తేది మరియు సమయం: 16-06-2025 మ॥ 3.00 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: సూపరింటెండెంట్ ఇంజనీర్, (KZ), GHMC, సెల్: 8790522144, కమీషనర్. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, (KZ), GHMC
DIPR.RO.No.3484-PP/CL/Advt/1/2025-26 , Dt: 12-06-2025

# ప్రజాసంక్షేమమే అసలైన రాజకీయం!

చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో మహిళల సంక్షేమం కోసం తీసుకున్న “తల్లికి వందనం” పథకం, రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది తల్లుల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా మహిళలకు నిరంతర ఆర్థిక మద్దతు అందించడం వలన వారి జీవితాలలో ఆత్మవిశ్వాసం పెరిగింది, సామాజిక స్థానం మెరుగైంది. ఆర్థికంగా స్వతంత్రంగా ఉండటం వలన తల్లులు తమ కుటుంబాలను సమర్థవంతంగా నిర్వహించగలిగే అవకాశాలు సృష్టించుకున్నారు. పిల్లల పోషణ, ఆరోగ్యం, విద్యపై మరింత దృష్టి పెట్టడం వలన సమాజంలో పేదతరగతి మహిళల కుటుంబాలు దారిద్ర్యం నుండి బయటపడటానికి ఇది సులభతరం చేసింది.

ఈ పథకం అమలు ద్వారా మహిళలు కుటుంబాల్లోనే కాకుండా, తమ పరిసరాల్లో కూడా గౌరవాన్ని పొందుతున్నారు. ఆర్థిక స్వాతంత్ర్యం తల్లులకు కేవలం ఆదాయం కాకుండా, వారి స్వరాన్ని వినిపించుకునే శక్తిగా మారింది. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు, చిన్న వ్యాపారాలు ప్రారంభించడం, ఆర్థిక వ్యవహారాలలో మరింత చురుకుదనం కనిపిస్తోంది. వీటన్నీ మహిళల సామాజిక సాధికారతకు దారితీస్తున్నాయి.

చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ పథకాల సక్సెస్ కథలు ఇవే కాదు. రైతు బంధు, పేదలకు వైద్య సాయం, యువతకు ఉద్యోగ అవకాశం వంటి పలు పథకాలు కూడా సామాజిక న్యాయానికి, ఆర్థిక సమానత్వానికి దోహదం చేస్తున్నారు. ఈ పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య సదుపాయాల సమాన విస్తరణ, సంక్షేమం అందుబాటులోకి వచ్చింది. ప్రభుత్వం పారదర్శకతతో ప్రజలకు నేరుగా లాభాలు చేరే విధంగా చర్యలు తీసుకోవడం విశేషం. రాజకీయంగా చూస్తే, ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ప్రభుత్వం మరియు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మధ్య ఆవేశపూరిత రాజకీయ వాతావరణం సృష్టించబడింది. దీని కారణంగా పలు సందర్భాల్లో సంక్షేమ పథకాల అమలు ఆలస్యం అవుతూ ప్రజలకు అసౌకర్యాలు ఏర్పడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో టీడీపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమ పథకాలపై మరింత కేంద్రీకృతమై, రాజకీయ వేధింపులకు దూరంగా ప్రజల అభివృద్ధి కోసం పని చేయడం అత్యంత అవసరం. అవకాశాలు అందించడంలో మరియు సంక్షేమం పంచడంలో టీడీపీ ప్రభుత్వం పటిష్ట దిశగా ముందుకు సాగింది. ఈ విధానం ప్రజలలో ప్రభుత్వ పట్ల నమ్మకాన్ని పెంచుతూ, ఒక శక్తివంతమైన రాజకీయ వైఖరిని నిర్మించింది. ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావడమే ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకే, తల్లికి వందనం పథకం వంటివి మరింత విస్తరించి, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ మంది మహిళలకూ అందుబాటులోకి రావాలి.

మహిళల ఆర్థిక సాధికారత పెరిగితే వారి కుటుంబాలు, సమాజాలు సుస్థిరతను పొందుతాయి. పిల్లల చదువు, ఆరోగ్యం మెరుగుపడటం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు సురక్షితం అవుతుంది. ఈ క్రమంలో, టీడీపీ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం మరింత అవగాహన కలిగి, పథకాల అమలులో నాణ్యత, సమర్థత పెంపొందించుకోవాలి. ప్రభుత్వ రంగంలో సాంకేతికతను వినియోగించి, నేరుగా ఉపయోగదారులకు సహాయం చేరే విధంగా పథకాలను మలచుకోవడం అవసరం.

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో టీడీపీ పార్టీ సభ్యులు, నేతలు రాజకీయ తాత్కాలిక వ్యతిరేకతలను పక్కన పెట్టి, ప్రజల సంక్షేమాన్ని ప్రథమంగా పరిగణించి పని చేయాలి. రాజకీయ దోపిడీలలో పడకుండా ప్రజల అభివృద్ధి పైనే దృష్టి పెట్టడం రాష్ట్రం కోసం అవసరం. చంద్రబాబు నాయుడు నాయకత్వం లో టీడీపీ ప్రభుత్వం దీన్ని సక్రమంగా చేపట్టి ప్రజల హృదయాలలో మరింత స్థానం సంపాదించగలదు.

మొత్తానికి, “తల్లికి వందనం” వంటి సంక్షేమ పథకాల విజయవంతమైన అమలు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సామాజిక, ఆర్థిక ప్రగతికి నూతన గమ్యాలను అందుకుంది. మహిళల సాధికారత మరియు కుటుంబాభివృద్ధి రంగాల్లో ఈ పథకం అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు చూపింది. దీని ద్వారా టీడీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పని చేస్తూ, రాష్ట్ర అభివృద్ధికి మద్దతుగా నిలుస్తోంది.

చదువు, ఆరోగ్యం, ఉపాధి, గౌరవంబీఇవి ఒక మహిళ జీవితంలో అత్యంత ముఖ్యమైన అంశాలు. ఒక కుటుంబాన్ని ముందుకు నడిపించగల శక్తి మహిళలోనే ఉంది. అలాంటి మహిళల కోసం ప్రభుత్వం తీసుకునే ప్రతి పథకం నిశ్చితంగా ఒక మార్పును తీసుకొస్తుంది. “తల్లికి వందనం” వంటి పథకాలు కేవలం డబ్బును అందజేయడమే కాదు, వారి గౌరవాన్ని పెంచే ప్రయత్నంగా మారుతాయి. ఈ పథకం ఆర్థిక సాయం మాత్రమే కాదు, ఒక తల్లిని సమాజం ఎంతగా గౌరవించాలో చెప్పే సందేశం కూడా. ఈ పథకానికి ఓ ప్రామాణిక స్వరూపం ఇవ్వడానికి టీడీపీ ప్రభుత్వం ఎంతో శ్రమించింది. చంద్రబాబు నాయుడు వంటి అనుభవజ్ఞుడు ముఖ్యమంత్రిగా ఉన్నందున, ప్రతి పథకానికి భవిష్యత్ అవసరాలు ఎలా ఉండబోతున్నాయో ముందుగానే అర్థం చేసుకొని అమలు చేయడం జరిగింది. గతంలో అమ్మఒడి వంటి పథకాలను వాడుకుని ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు చూసినప్పటికీ, వాటిలో ఉన్న లోపాలను అధిగమిస్తూ, నిజమైన తల్లులకే ఈ సాయం చేరేలా “తల్లికి వందనం” రూపొందించబడింది.

ఒక తల్లి ఆర్థికంగా బలపడినప్పుడు ఆమె పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వగలదు. పిల్లలకు విద్యలభ్యం చేయడంలో తల్లి పాత్ర అపూర్వమైనది. ఈ పథకం అందిస్తున్న ఆర్థిక మద్దతుతో తల్లులు తమ పిల్లల కోసం స్కూల్ ఫీజులు చెల్లించగలుగుతున్నారు, అవసరమైన పుస్తకాలు, దుస్తులు కొనుగోలు చేయగలుగుతున్నారు. దీని వల్ల పిల్లల చదువులో ఆర్థిక దెబ్బ తగలకుండా ఉంటుంది. ఇది రాష్ట్రం విద్య రంగానికి కూడా ఒక స్థిరమైన మద్దతుగా మారుతోంది.

ఇక గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం ప్రభావం మరింత ఎక్కువగా ఉంది. ఎందుకంటే అక్కడ మహిళలు తరచూ ఉపాధి లేకుండా, కుటుంబాన్ని నడిపించడంలో ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ సహాయం తక్కువగా ఉంటుంది. “తల్లికి వందనం” పథకం వారు మొదటి సారి గౌరవంగా, రాష్ట్రం పట్ల అభిమానం పెరిగేలా చేస్తోంది. ఇది వారిలో ఓ గౌరవాన్ని కలిగిస్తుంది“రాష్ట్రం నన్ను గుర్తిస్తోంది” అనే భావన. ఇది వారిలో ఆత్మగౌరవాన్ని పెంచుతుంది.

టీడీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని వేదికగా చేసుకుని మహిళల కోసం మరిన్ని చర్యలు తీసుకోవాలి. ఉదాహరణకు, ఈ పథకానికి లింక్‌గా మహిళలకు మైక్రో ఫైనాన్స్, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. చిన్న వ్యాపారాలు ప్రారంభించడానికి మార్గదర్శకాలు ఇవ్వవచ్చు. వారు ఎవరిమీద ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించగలగడం ఈ సంక్షేమ పాలన యొక్క అసలైన విజయంగా ఉంటుంది. ఈ విధంగా తల్లులు ఆర్థికంగా బలపడితే, కుటుంబాలే కాదు సమాజం కూడా అభివృద్ధి పథంలోకి వస్తుంది.

చంద్రబాబు నాయుడు వంటి విజనరీ నాయకుడి చేతిలో ఈ పథకం ఉండటం వల్ల దీని అమలులో నాణ్యత, పారదర్శకత తప్పనిసరిగా కనిపిస్తుంది. ఈ పథకానికి అవసరమైన ఫండింగ్, అమలు స్థాయి అధికారుల తగిన సమన్వయం, మరియు క్రమపద్ధతిలో డేటా ఆధారిత తీరుతో అమలవుతుండటం చాలా గమనించదగిన అంశాలు. ఇది ఇతర రాష్ట్రాలకు ఒక ప్రామాణిక నమూనా అవుతుంది. అంతే కాదు, మహిళల అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక స్వాతంత్ర్యమే కాదు. ఆత్మగౌరవం, సమాజంలో గౌరవం, పిల్లల భవిష్యత్తుపై పట్టుదల బీ ఇవన్నీ కలగలిపి మహిళలు సామాజికంగా ఎదగడమే లక్ష్యం. ఈ లక్ష్యాన్ని “తల్లికి వందనం” ఎంతో సమర్థంగా చేరుతుంది.

ఇక చివరగా, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రాజకీయ పార్టీల మధ్య ఆరోపణలు, ప్రతీక్షలు కాకుండా, ప్రజల సంక్షేమం పట్ల ఓ స్పష్టమైన లక్ష్యం ఉండాలి. టీడీపీ తన అనుభవంతో, సంక్షేమం పట్ల తన నిబద్ధతతో మళ్లీ ప్రజల మద్దతును పొందింది. ఇలాంటి పథకాల ద్వారా సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత టీడీపీకి ఉంది. ప్రజల విశ్వాసాన్ని గెలవాలంటే సంక్షేమమే దారి. “తల్లికి వందనం” పథకం ఆ దారిలో ఒక గొప్ప అడుగు.

# తల్లులకు గౌరవమే ‘తల్లికి వందనం’

- మరో హామీని నిలుపుకున్న కూటమి సర్కార్
- చదువుకునే పిల్లలకు బాసటగా ప్రభుత్వం
- ఆర్థిక స్థితిని మెరుగుపర్చే దిశగా కూడా ముందడుగు
- పిల్లల చదువులపై, ఆరోగ్యంపై మరింత ఖర్చు కు బాబు నిర్ణయం
- ఏపీ విద్యావ్యవస్థలో పెనుబీర్పులకు శ్రీకారం



తేజస్వి
హైదరాబాద్

తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధినేత నారా చంద్రబాబు నాయుడు మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న మొదటి కీలకమైన నిర్ణయాల్లో ఒకటి “తల్లికి వందనం” అనే పథకం ప్రారంభించడం. ఇది ఆంధ్రప్రదేశ్లో మాతృభక్తికి, తల్లి గౌరవానికి ప్రతీకగా నిలిచే ఒక చారిత్రాత్మకమైన చర్యగా మారింది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో తల్లుల పట్ల గౌరవాన్ని పెంపొందించడమే కాకుండా, వారి ఆర్థిక స్థితిని మెరుగుపర్చే దిశగా కూడా ముందడుగు వేసింది. ఈ “తల్లికి వందనం” పథకం ద్వారా ప్రతి ఇంటిలో తల్లి పాత్రను గుర్తించి, వారికి నెలవారీగా ఆర్థిక సహాయం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వచ్చింది.

తల్లికి వందనం అనే పథకం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళల సాధికారతకు మార్గం వేసిన ఒక విప్లవాత్మక యోచన. ఈ పథకం ద్వారా తల్లులకు నెలకు రూ.15,000 నేరుగా వారి ఖాతాల్లో జమవుతుండడం వల్ల వారు తమ అవసరాల కోసం ఎవరి మీద ఆధారపడాల్సిన అవసరం లేకుండా ఆర్థిక స్వాతంత్ర్యం పొందుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇది ఒక మార్గదర్శకంగా మారింది. తల్లులు ఇప్పుడు తమ నిర్ణయాలు తాము తీసుకోవడం ప్రారంభించారు. తమ పిల్లల చదువు, ఆరోగ్యం కోసం డబ్బును ఖర్చు చేయగలగడం వల్ల వారి కుటుంబాల్లో గౌరవం పెరిగింది. ఇంతవరకూ గృహిణిగా కేవలం ఇంటికే పరిమితమైన మహిళలు, ఇప్పుడు కుటుంబ ఆర్థిక వ్యవస్థలో భాగస్వామిగా మారి నిర్ణయాల్లో పాత్ర పోషిస్తున్నారు.

తల్లి ఆర్థికంగా బలంగా ఉండటం వల్ల ఆమె మాటకు ప్రాముఖ్యత పెరుగుతుంది. కుటుంబ సభ్యులు ఆమె అభిప్రాయాలను గౌరవించడం, ఆమె తీర్మానాలను పరిగణలోకి తీసుకోవడం ప్రారంభించారు. ఇది మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా, వారికి ఒక గుర్తింపు తెచ్చిపెడుతోంది. తమ పిల్లల భవిష్యత్తు కోసం తల్లులు మరింత శ్రద్ధ తీసుకుంటున్నారు. పిల్లల చదువులపై, ఆరోగ్యంపై మరింత ఖర్చు చేయగలుగుతున్నారు. ఇది కుటుంబ స్థాయిని మెరుగుపరుస్తుంది.

మహిళలు తమ ఖాతాల్లోకి వచ్చే డబ్బుతో చిన్న స్థాయి వ్యాపారాలు కూడా మొదలుపెడుతున్నారు. ఉదాహరణకు, పాలు, కూరగాయలు, కుట్టుబడి పనులు మొదలైన వాటిని ప్రారంభించి, స్వయం ఉపాధిని పొందుతున్నారు. ఇది వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఇది ఒక దార్శనికమైన మార్పుగా మారుతోంది. ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు మహిళలు తమ కాళ్లపై నిలబడుతున్నారు.

ఇది కేవలం వ్యక్తిగత ఆర్థిక ప్రయోజనాలు మాత్రమే కాదు, మహిళల సామాజిక స్థితిని కూడా మార్చింది. తల్లులు ఇప్పుడు తమ మధ్య సంబంధాలు పెంచుకుంటూ సహకార సంఘాలు, స్వయం సహాయక సంఘాలుగా మారుతున్నారు. వారు సమాజంలో తమ స్థానం కోసం పోరాడడం ప్రారంభించారు. ఈ పథకం మహిళల సంఘటిత శక్తిని పెంచడంలో కీలకంగా మారింది.

తల్లులు ఒక్కొక్కరిగా కాకుండా, సంఘాల రూపంలో చొరవ తీసుకుంటూ వ్యవసాయ సంబంధిత వ్యాపారాలు, హస్త కళలు, దినసరి అవసరాల తయారీ వంటి చిన్న వ్యాపారాల్లో తమ భాగస్వామ్యాన్ని పెంచుతున్నారు. ఇది వారి జీవితాలను మెరుగుపర్చడమే కాదు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను కూడా బలోపేతం చేస్తోంది.

ఈ పథకం ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తల్లుల కోసం వం-మవుతోంది. పట్టణాల్లో కొంతమేరకు స్వావలంబన ఉన్నా, గ్రామీణ ప్రాంత తల్లులు ఇప్పటివరకు పూర్తిగా ఇంటి పనుల్లోనే నిమగ్నమై ఉండేవారు. ఇప్పుడు వారికి ఓ నూతన ప్రపంచాన్ని చూడటానికి, తమ ఆలోచనలకు రూపమివ్వటానికి తగిన వేదికగా ఈ పథకం నిలుస్తోంది. తల్లి ఇంటికి ధనం అందించగలిగిన వ్యక్తిగా మారిన తర్వాత, కుటుంబ వ్యవస్థలో ఆమె మాటకు విలువ పెరుగుతుంది. ఈ మార్పు ద్వారా తల్లులు పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు తాలూకు నిర్ణయాలలో చురుకైన పాత్ర పోషించగలుగుతున్నారు. ఇది కుటుంబ నిర్ణయాలపై ఆమె హస్తక్షేపం పెరగడమే కాదు, కుటుంబ సభ్యుల గౌరవాన్ని కూడా పొందే అవకాశాన్ని కల్పిస్తుంది.

ఆర్థిక స్వాతంత్ర్యం వల్ల కుటుంబాల్లో కలహాలు తగ్గుతున్నాయి. ముఖ్యంగా ప్రాథమిక అవసరాల కోసం జరిగే గొడవలు తగ్గడంతో కుటుంబ వాతావరణం ప్రశాంతంగా మారుతోంది. పిల్లలు మంచి వాతావరణంలో పెరుగుతుండడంతో వారి నైతికత, మానసిక స్థితి మెరుగవుతోంది. కుటుంబ సభ్యుల మధ్య పరస్పర విశ్వాసం పెరుగుతోంది. ఆర్థికంగా బలపడిన తల్లి తనలో ఉన్న నాయకత్వాన్ని గుర్తించగలుగుతుంది. గ్రామస్థాయి స్వయం సహాయ సంఘాలు, సంఘటిత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా ఆమె సామాజిక చైతన్యం పెరుగుతుంది. దీన్ని బట్టి, పల్లె నుండి పట్టణం వరకు మహిళల్లో నాయకత్వ గుణాల వికాసానికి ఈ పథకం మార్గం వేస్తోంది. ఆర్థిక స్వాతంత్ర్యం లేని మహిళ కుటుంబంలో తక్కువ స్థాయిలో భావించబడుతుంది. ఎప్పుడైనా ఆమెకు అవసరం అయితే, ఇతరులను అడగాల్సిందే. కానీ “తల్లికి వందనం” ద్వారా వచ్చే స్థిర ఆదాయం ఆమెను ఎవరిని అడగకుండా, స్వయంగా తన అవసరాలను తీర్చుకునే స్థితికి తీసుకువస్తుంది. ఇది భర్త ఆధిపత్యాన్ని తగ్గిస్తూ, భార్యను జీవన భాగస్వామిగా తీర్చిదిద్దే మార్గాన్ని ఏర్పరుస్తుంది.

ప్రభుత్వం ఇచ్చే డబ్బుతో తల్లులు కేవలం కుటుంబ ఖర్చులను నెట్టుకొనే స్థాయికి పరిమితం కావడం లేదు. కొందరు మహిళలు చిన్న స్థాయి వ్యాపారాలను ప్రారంభిస్తున్నారు. ఉదాహరణకు కూరగాయల వ్యాపారం, పాలు, గుడ్లు, ఇంటి వద్ద తయారయ్యే ఫుడ్ ఐటెమ్స్ అమ్మడం వంటి ఉపాధుల ద్వారా తాము సంపాదకురాలిగా మారుతున్నారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచుతుంది.

పథకం లబ్దిదారులుగా ఉన్న మహిళలు పరస్పర బంధాన్ని పెంచుకుంటున్నారు. ఒక్కొక్కరిగా కాదు, గ్రూపులుగా చొరవ తీసుకొని సహకార సంఘాలు ఏర్పరుస్తున్నారు. తమ డబ్బులను సమిష్టిగా మేనేజ్ చేసి పెద్ద వ్యాపారాల దిశగా సాగుతున్నారు. ఇది మహిళల సమూహ శక్తిని పెంచుతుంది.

ఈ పథకం ద్వారా లబ్దిదారులు తమ ఓటు విలువను అర్థం చేసుకుంటున్నారు. ప్రభుత్వం తమకు నేరుగా సహాయం చేస్తే, రాజకీయంగా చురుకుగా పాల్గొనాలన్న ఆలోచన పెరుగుతోంది. తల్లులు, మహిళలు ఇప్పుడు గ్రామీణ, పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలుస్తున్నారు. ప్రజాస్వామ్యంలో వారు తమ స్థానాన్ని నిర్మించుకుంటున్నారు. ఇది ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని పెంచుతోంది.

అలాగే మహిళలు ఖర్చు చేసే శక్తిని పెంపొందించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది ఒక బలంగా మారుతోంది. వారి ఖర్చులు లోకల్ మార్కెట్లలో డిమాండ్ను పెంచుతున్నాయి. ఇది చిన్న వ్యాపారాలు, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలకు అనుకూలతను కలిగిస్తోంది. దాంతో ఉపాధి అవకాశాలు, ఉత్పత్తి స్థాయిలు పెరిగాయి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ప్రగతిపథంలో సాగుతోంది.

ఇంతటి గొప్ప ప్రయోజనాలు కలిగించే ఈ పథకం దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఒక ఆదర్శంగా నిలిచింది. మహిళల సాధికారతపై ప్రభుత్వ నిబద్ధతను చాటే ఈ విధమైన పథకాలు దేశ వ్యాప్తంగా అవసరంగా మారాయి. మహిళలు ఆర్థికంగా బలపడితే దేశ అభివృద్ధి వేగవంతం అవుతుంది అనే ఆలోచన ఈ పథకం ద్వారా ఆచరణలోకి వచ్చింది.

ఈ పథకాన్ని రూపొందించి అమలు చేసిన చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టికి అభినందనలు తెలపాల్సిందే. ఆయన పాలనలో ఎల్లప్పుడూ మహిళల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. మాతృశక్తిని గౌరవించే విధంగా ఈ పథకం రూపుదిద్దుకుంది. తల్లి ముఖంలో చిరునవ్వు చిగురించాలన్న సంకల్పంతో రూపొందించిన ఈ పథకం వాస్తవానికి లక్షల కుటుంబాల్లో ఆనందాన్ని నింపింది.

మహిళలు ఇప్పుడు తాము పొందిన సొమ్ముతో వారి జీవితాలను స్వయంగా మలచుకుంటున్నారు. వారు పిల్లల చదువుకు ఖర్చు చేస్తారు, ఆరోగ్య సేవలు తీసుకుంటారు, చిన్న వ్యాపారాలు మొదలుపెడతారు. వారికి అవసరమైన వస్తువులు కొనుగోలు చేస్తారు. వీటన్నింటి ఫలితంగా వారు తమ సామర్థ్యాన్ని, మేధస్సును మరింతగా వినియోగించగలుగుతున్నారు. ఇది వారికి భవిష్యత్తులో మరింత బలాన్ని, అవకాశాలను కల్పిస్తుంది.

ఇదే సమయంలో, సమాజం కూడా వారిని గౌరవించడం ప్రారంభించింది. ఆర్థికంగా స్వతంత్రంగా ఉండే మహిళను సమాజం ఎదుట విలువైన వ్యక్తిగా చూస్తోంది. కుటుంబానికి, సమాజానికి, రాష్ట్రానికి కూడా ఆర్థిక స్వాతంత్ర్యం గల మహిళల అవసరం ఎంత ముఖ్యమో ఈ పథకం ద్వారా స్పష్టమైంది.

ఇంతటి గొప్ప సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకొచ్చిన చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలియజేయడం ఒక్కటే కాదు, ఇలాంటి పథకాలను కొనసాగిస్తూ మరిన్ని పథకాలను రూపొందించాలి అనే అభిలాష కూడా ప్రతి మహిళలో, ప్రతి కుటుంబంలో ఉన్నది. ఈ పథకం ఒక తల్లికి గౌరవాన్ని కలిగించడమే కాదు, సమాజానికి ఒక మార్గదర్శకాన్ని అందించింది.

ఇది కేవలం ఒక ఆర్థిక సహాయం కాదు. ఇది ఒక కుటుంబాన్ని మార్చే శక్తి, ఒక తరం భావజాలాన్ని మారుస్తున్న ఆలోచన. ఇది తల్లిని ఓ గౌరవస్థానానికి తీసుకెళ్లే మార్గం. ఇది సమాజానికి ఒక కొత్త విజ్ఞానాన్ని నేర్పిన పథకం. రాష్ట్ర అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు, ఫ్యాక్టరీలు మాత్రమే కాదు ,ప్రతి తల్లి ముఖంలో చిరునవ్వు కూడ రాష్ట్ర పురోగతికి సంకేతమే. ఆ చిరునవ్వును తేవడమే తల్లికి వందనం పథకానికి పరమోన్నత విజయంగా నిలుస్తోంది.

“తల్లికి వందనం” పథకం నేరుగా డబ్బు ఇచ్చే పథకంగా మాత్రమే కాకుండా, మహిళలలో ముఖ్యంగా తల్లుల జీవితాల్లో ఓ దృఢమైన మార్పును తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తోంది. “తల్లికి వందనం” పథకం కేవలం ప్రభుత్వ పథకం మాత్రమే కాదు అది మహిళలు, ముఖ్యంగా తల్లుల జీవితాల్లో శాశ్వత మార్పును తీసుకురావడానికి రూపొందించిన సామాజిక విప్లవం. ఇది మహిళలకు ఆర్థిక బలం మాత్రమే కాక, మానసిక, సామాజిక, కుటుంబ, రాజకీయ బలాన్ని కూడా ఇస్తుంది.

ఈ విధంగా, ఈ పథకం ద్వారా మహిళలు తమ జీవితాలను స్వయంగా నిర్మించుకునే శక్తిని పొందుతున్నారు. ఇది చంద్రబాబు నాయుడు గారి మహిళా సాధికారతపై ఉన్న దృక్పథానికి జీవంత ఉదాహరణ. ఈ పథకం భారతదేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుంది.

# ఆత్మ రక్షణ పేరుతో అంతర్గత యుద్ధం

- ప్రజలందరికీ ఆయుధాల లైసెన్సులు మంజూరు నిర్ణయం
- చట్టవ్యతిరేక శక్తుల చేతుల్లోకి ఆయుధాలు వెళ్తే పరిస్థితి ఏంటి..?
- సీఎం హిమంత బిశ్వ శర్మ చెబుతున్న మాటలు దేనికి సంకేతం
- సామాజికతను దెబ్బతీసే ప్రమాదానికి దగ్గరవ్వడమే
- బెంగాలీ మాట్లాడే ముస్లింలను తరిమివేసే ప్రక్రియ



పట్ట. హరి ప్రసాద్
8790843009

అస్సాం బార్డర్ ప్రాంతాల్లో 21 ఏళ్లు నిండిన ప్రజలందరికీ ఆయుధాల లైసెన్సులు మంజూరు చేయాలని అక్కడి సర్కారు నిర్ణయించినా విషయం తెలిసిందే. అయితే ఇది రాజ్యాంగానికి ఏమాత్రం దగ్గరగా లేని విషయమే.. ఒక విధంగా చెప్పాలంటే రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే! బార్డర్ల నుంచి చొరబడి బెదిరింపులకు దిగేవారి నుంచి రక్షణ, వ్యక్తిగత భద్రత కల్పించేందుకు ఆయుధాల లైసెన్సులివ్వాలని నిర్ణయించినట్లు సీఎం హిమంత బిశ్వ శర్మ చెబుతున్నారు. ఇది దేనికి సంకేతం..! ప్రజలకు రక్షణ, భద్రత, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చేయాల్సిన బాధ్యత ఎన్నికైన ప్రభుత్వాలదే!... కానీ ఇక్కడ అందుకు భిన్నంగా మతం, జాతి వైషమ్యాలు రెచ్చగొట్టి%ఞ% లవ్ జిహాద్, భూమి పేర్లతో విభజనను పెంచి లబ్ధి పొందడమే లక్ష్యంగా కనిపిస్తోంది. అయితే ఇక్కడ బిజెపి డబుల్ ఇంజన్ సర్కారు ఉంది. అయినప్పటికీ సంబంధిత సంఘం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలోనే పాలన చేస్తున్నట్లుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

బుల్డోజర్లతో ముస్లింల ఇళ్లను నేలమట్టం చేసి శరణార్థుల్లా మార్చేయడం, వారి జీవనోపాధి, వ్యాపారాలను దెబ్బతీయడం అస్సాం బిజెపి సర్కారు పనిగా పెట్టుకుంది. ఆయుధాలివ్వడానికి ప్రభుత్వం గుర్తించిన ప్రాంతాల్లో ముస్లిం జనాభా అధికంగా ఉండటం ఆందోళనకరం. అక్కడ ముస్లిమేతరులకు ఆయుధాలివ్వడం మత విభజనను తీవ్రతరం చేసి, సామాజికతను దెబ్బతీసే ప్రమాదానికి దగ్గరవ్వడమే. అయితే ఏళ్ల తరబడి మణిపూర్లో మంటలు రేగడం బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే. గత కొన్నేళ్లుగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా నేతృత్వంలోని బిఎస్ఎఫ్, రాష్ట్ర పోలీసులు కలిసి మతం అడ్డుపెట్టుకొని అక్రమ వలసదారులుగా చిత్రీకరించి, వారిని చట్టవిరుద్ధంగా దేశం నుంచి బయటకు పంపిస్తున్నారు.

జాతి, భాషా, కన్న భూమినీ కాపాడతామని లొట్ట పీసు కబుర్లు చెప్పి%ఞ% మత విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారు. పహల్ గామ్ ఉగ్రదాడి తరువాత ఎలాంటి ధ్రువీకరణ లేకుండానే బెంగాలీ మాట్లాడే ముస్లింలను తరిమివేసే ప్రక్రియ మరింత ఎక్కువగా జరుగుతుంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు రావడం, గౌహతి హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో ఫిర్యాదులు రావడంతో%ఞ% పంపించిన వాళ్లని తిరిగి రాష్ట్రంలోకి తీసుకురావాల్సి వచ్చింది. విదేశీయులను వారి దేశాలకు పంపించేయాలని చెబుతూనే, భారత పౌరులా? కాదా? అనే దానిపై ఎలాంటి నిర్ధారణ కాకుండా దేశం నుంచి పంపించలేమని సుప్రీం కోర్టు తేల్చి చెప్పేసింది. దేశంలో ప్రవేశించే పేదలు, ఎలాంటి పత్రాలు, నేరచరిత్ర లేని వారిని గౌరవంగా చూడాలి. వారిపట్ల చట్టప్రకారం వ్యవహరించాలి. అంతేగాని ట్రంప్ మాదిరిగా చట్టాలను ఉల్లంఘించి, నేరస్తుల్లా అవమానించడ సరికాదు. వారిని టార్గెట్ చేస్తూ బూచిగా చూపి స్థానికులకు వెపన్స్ ఇవ్వడం పెద్ద ప్రమాదకరం. 2016 ఆయుధ నియమాల ప్రకారం పరిమిత సంఖ్యలోనే లైసెన్సులు ఇస్తారు. కానీ ఇక్కడ సర్కారు మాత్రం ఎలాంటి కఠిన నియమాలు లేకుండా ఆయుధాలు ఇస్తోంది. అవి చట్టవ్యతిరేక శక్తుల చేతుల్లోకి వెళ్తే పరిస్థితి ఏంటి..?

సంరక్షణను, స్వీయ రక్షణ పక్కన పెడితే.. వ్యక్తిగత కక్షలు, గ్యాంగ్ వార్ల కాల్పులు, హింసకు కారణం కావొచ్చు. దీనికి కారణం అమెరికా ఉదాహరణగా చెప్పుకోవచ్చు అమెరికాలో గన్ కల్చర్ చూస్తున్నది నిజం. అకారణంగానే పౌరులపై కాల్పులు జరుపుకున్న సంఘటనలో ఎన్నో.... సామాన్యుడి నుంచి ట్రంప్ లాంటి వ్యక్తుల వరకు కూడా కాల్పులు జరిగాయ%శీ%టే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇక అస్సాంలో ఉగ్రవాద సంస్థల మూలాలు ఉన్నాయనేది తెలిసిన విషయం. మరి శాంతి భద్రతలను కాపాడటం, చొరబాట్లను కట్టడి చేయడం, మంచి వాతావరణం కల్పించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. కానీ వాటన్నింటిని గాలికొదిలేసి ఆయుధాలు ఇవ్వడమనేది..భయానక సమస్యల సృష్టికే మూలమవుతుంది. అక్కడి ప్రతిపక్షాలు, రాజకీయ నిపుణులు విజ్ఞులు నిడదీసి నిరాకరించినా పరిగణలోకి తీసుకోకపోవడం బాధాకరం. డబల్ ఇంజన్ సర్కార్ అయ్యుండి ఇలాంటి విధానాలకు స్వాగతం పలకడం ఒక విధంగా నేర చరిత్రకు అవకాశం ఇచ్చినట్లే అవుతుంది. ఇప్పటికైనా ఇలాంటి ప్రమాదకర నిర్ణయాలను డబుల్ ఇంజన్ సర్కారు వెనక్కి తీసుకుంటే శుభ పరిణామమే.

# చదువరుల పాలిట అక్షయ పాత్ర-మొబైల్ లైబ్రరీ యాప్లు.”

స్మార్ట్ఫోన్లు ఒకప్పుడు పుస్తకాలంత సర్వసాధారణంగా మారిన ఈ యుగంలో, మొబైల్ లైబ్రరీ యాప్లు ఒక శక్తివంతమైన మార్పుగా ఆవిర్భవించాయి. జ్ఞాన సంపదను నేరుగా మన జేబుల్లోకి తీసుకొస్తున్నాయి. ఈ డిజిటల్ వేదికలు, ఎప్పుడైనా, ఎక్కడైనా యాక్సెస్ చేయగలిగే సామర్థ్యంతో ఉన్నాయి. మనం సాహిత్యం, పరిశోధన,లేదా ఏ ఇతర అభ్యాసంతో ఎలా సంబంధం కలిగి ఉంటామో అలాగే మార్చివేస్తున్నాయి. ఇకపై లైబ్రరీ అనే స్వరూపం ,ఉనికి భౌతిక గోడలకు మాత్రమే పరిమితం కాకుండా, ఒక్క ట్యాప్తో ఎనలేని పుస్తకాలు, ఆడియోబుక్లు, అనేక విద్యా సంబంధిత వనరులను పాఠకులు అన్వేషించవచ్చు. ఈ సాంకేతికత, సాహిత్య సమ్మేళనం కేవలం సౌలభ్యం మాత్రమే కాదు. ఇది జ్ఞానానికి ప్రజాస్వామ్య యాక్సెస్ను ప్రోత్సహించే లక్షణం. జీవితకాల అభ్యాస సంస్కృతిని పెంపొందించే విప్లవం.మొబైల్ లైబ్రరీ యాప్లఆకర్షణ వాటి అసమానమైన యాక్సెసిబిలిటీలో ఉంది. సాంప్రదాయ లైబ్రరీలు నిర్దిష్ట పని గంటలు ప్రత్యేక స్థాలాలలో పనిచేస్తాయి. కానీ ఈ యాప్లు 24/7 అందుబాటులో ఉంటాయి. బిజీగా ఉన్న ప్రొఫెషనల్స్, విద్యార్థులు, పరిశోధకులు, సాధారణ రీడర్స్ రాత్రి ,పగలు సమయంలో చదివే వారి షెడ్యూల్లకు అనుగుణంగా ఎప్పుడంటే అప్పుడు అందుబాటులో ఉంటాయి. రద్దీగా ఉన్న రైలులో ప్రయాణిస్తున్నా లేదా డాక్టర్ కార్యాలయంలో వేచి ఉన్నా, ఒక లైబ్రరీ యాప్ ఖాళీ క్షణాలను జ్ఞాన సమృద్ధి అవకాశాలుగా మార్చగలదు. ఉదాహరణకు, ఓవర్డ్రైవ్ అభివృద్ధి చేసిన “లిబ్బీ యాప్”, స్థానిక పబ్లిక్ లైబ్రరీ కార్డ్తో ఈ-బుక్కు మరియు ఆడియోబుక్కను అరువుగా తీసుకోవడానికి అనుమతిస్తుంది. న్యూయార్క్లోని ఒక పాఠకుడు సబ్వేలో ప్రయాణిస్తూ “చిమమండా ఎన్గోజీ అడిచీ” నవలను చదవగలడు, అదే సమయంలో భారతదేశంలోని గ్రామీణ ప్రాంతంలోని ఒక విద్యార్థి తన ఫోన్లో విద్యా జర్నల్లను యాక్సెస్ చేయగలడు.భౌగోళిక మరియు ఆర్థిక అంతరాలను తగ్గిస్తూ. సాధారణ సౌలభ్యానికి మించి, మొబైల్ లైబ్రరీ యాప్లు భౌతిక లైబ్రరీల సేకరణలకు సమానమైన, కొన్నిసార్లు వాటిని అధిగమించే విస్తృత వనరులను అందిస్తాయి. “హూప్లా” మరియు “స్క్రిబ్డ్” వంటి ప్లాట్ఫారమ్లు బెస్ట్సెల్లర్ల నుండి అస్పష్టమైన విద్యా గ్రంథాల వరకు, “కామిక్స్”, “షీట్ మ్యూజిక్”, “పాడ్కాస్ట్”తో సహా మిలియన్ల కొద్దీ శీర్షికలను అందిస్తాయి. ఈ వైవిధ్యం విభిన్న ఆసక్తులు మరియు అభ్యాస శైలులను తీరుస్తుంది. సాధారణ పాఠకుల నుండి పరిశోధకుల వరకు అందరికీ విలువైనది ఏది కావాలో దానిని అడిగిందే తడవుగా “అక్షయ పాత్ర లా అందిస్తుంది. ఉదాహరణకు, చరిత్ర [illegible] సిద్ధమవుతున్న ఒక ఉన్నత పాఠశాల విద్యార్థి జోస్టర్ యాప్ ద్వారా ప్రాథమిక మూల డాక్యుమెంట్లను డౌన్లోడ్ చేయగలడు. అదే సమయంలో ఒక తల్లిదండ్రులు లాంగ్ డ్రైవ్ సమయంలో తమ బిడ్డను అలరించడానికి “లిబ్బీ” పై పిల్లల ఆడియోబుక్కు స్ట్రీమ్ చేయవచ్చు. అందుబాటులో ఉన్న కంటెంట్ యొక్క విస్తృతత సమగ్రతను ప్రోత్సహిస్తుంది. ఈ యాప్లను విద్య మరియు వినోదానికి అనివార్య సాధనాలుగా మారుస్తుంది. అనుకూలీకరించదగిన టెక్ట్స్ సైజులు, సర్దుబాటు చేయగల బ్యాక్గ్రౌండ్ రంగులు, మరియు అంతర్నిర్మిత నిఘంటువులు దృష్టి లోపం లేదా భాషా అడెక్కులు ఉన్న పాఠకులకు యాక్సెసిబిలిటీని ప్రోత్సహిస్తాయి. “కిండిల్” మరియు “గూగుల్ ప్లే బుక్స్” వంటి యాప్లు పాఠకుల అభిరుచులకు తగిన భాగాలను” హైలైట్ “ చేయడానికి, “నోట్స్” తీసుకోవడానికి, మరియు వారి పురోగతిని ఫోన్, ట్యాబ్, లేదా ఈ-రీడర్లలో సమకాలీకరించడానికి అనుమతిస్తాయి. సజావుగా చదివే అనుభవాన్ని సృష్టిస్తాయి. ఆడియోబుక్ ఫీచర్లు, “వేరియబుల్ ప్లేబ్యాక్ స్పీడ్” ల వంటివి, వినియోగదారులు తమ సొంత వేగంతో కంటెంట్ను ఆస్వాదించడానికి అనుమతిస్తాయి. ఈ ఆవిష్కరణలు చదవడాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చడమే కాక, ఆధునిక వినియోగదారుల వేగవంతమైన, బహుళ-పనుల జీవనశైలిని కూడా సమన్వయం చేస్తాయి.అయితే, మొబైల్ లైబ్రరీ యాప్ల ఆవిర్భావం సవాళ్ల లేకుండా లేదు. ఈ అడ్డంకులు ఉన్నప్పటికీ, మొబైల్ లైబ్రరీ యాప్లు సంఘాలను సాధికారపరచే సామర్థ్యం అసాధారణమైనది. “వర్ల్డ్రీడర్” వంటి కార్యక్రమాలు, తక్కువ-ఆదాయ దేశాలలో పిల్లలకు ఉచిత ఈ-బుక్లను అందించడం ద్వారా, భౌతిక లైబ్రరీలు అరుదుగా ఉన్న ప్రాంతాలలో సాక్షరత మరియు విద్యను పెంపొందించడం ద్వారా జీవితాలను మార్చగలవు.మొబైల్ లైబ్రరీ యాప్ల సాంస్కృతిక ప్రభావం వ్యక్తిగత పాఠకులను అధిగమిస్తుంది. జ్ఞానాన్ని సార్వత్రికంగా యాక్సెస్ చేయగలిగేలా చేయడం ద్వారా, ఈ యాప్లు విద్య మరియు ప్రచురణలలో సాంప్రదాయ గేట్కీపింగ్ను సవాలు చేస్తాయి. ఇవి బుక్స్టోర్ షెల్ఫ్లకు ఎప్పటికీ చేరకపోవచ్చు. ఒక గ్రామంలోని రచయిత వాట్ప్యాడ్పై తమ కథను ప్రచురించి, ప్రపంచవ్యాప్త ప్రేక్షకులను చేరుకోవచ్చు, అదే సమయంలో ఒక పరిశోధకుడు రీసెర్చ్గేట్పై తమ ఆవిష్కరణలను పంచుకోవడం ద్వారా అంతర్జాతీయ సహకారాన్ని ప్రేరేపించవచ్చు. కంటెంట్ సృష్టి మరియు వినియోగం యొక్క ఈ ప్రజాస్వామ్యీకరణ సాహిత్య దృశ్యాన్ని మార్చివేస్తోంది. మరింత సమగ్రమైన పరస్పర సంబంధిత ప్రపంచాన్ని పెంపొందిస్తోంది.

లిడాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.
9849328496.

# బిజినెస్

## ఇసుజు మోటార్స్ -కేర్ మాన్సూన్ సర్వీస్ క్యాంప్




చెన్నై: ఉత్తమ సర్వీస్ మరియు యాజమాన్య అనుభవాన్ని అందించాలనే ఇసుజు యొక్క అంకితభావాన్ని పునరుద్ఘాటించుకుంటు జరిగే నిరంతర ప్రయత్నాల్లో, ఇసుజు మోటార్స్ ఇండియా తన ఇసుజు డి-మ్యాక్స్ పిక్-అప్స్ మరియు ఎస్‌యువి శ్రేణి కొరకు దేశవ్యాప్తంగా 'ఇసుజు %×%-కేర్ మాన్సూన్ క్యాంప్' ను నిర్వహిస్తోంది. ఈ సర్వీస్ క్యాంప్ వినియోగదారులకు అద్భుతమైన ప్రయోజనాలు దేతంతోటా ఈ వర్షాకాలములో సమస్య-రహితమైన డ్రైవింగ్ అనుభవము కొరకు నివారణాత్మక నిర్వహణ చెక్స్ ను అందించాలనే లక్ష్యముతో ప్రారంభించబడింది.'ఇసుజు కేర్' యొక్క కార్యక్రమము అయిన ఈ మాన్సూన్ క్యాంప్ అన్ని ఇసుజు అధీకృత డీలర్ సర్వీస్ అవుట్‌లెట్ లో జూన్ 16 %-% 21, 2025 మధ్యలో (రెండు రోజులు కలుపుకొని) ఏర్పాటు చేయబడుతుంది. ఈ సమయములో వినియోగదారులు వారి వాహనాల కొరకు ప్రత్యేక అర్హత ప్రయోజనాలను అందుకోవచ్చు.
ఈ మాన్సూన్ క్యాంప్ అహ్మెద్‌నగర్, అహ్మదాబాద్, అంబికాపూర్, బెంగళూరు, బరేలీ, బర్నర్, బాథిండ, భాండప్ భోపాల్, భువనేశ్వర్, బికనేర్, బిలాస్పూర్, కాలికట్, ఛత్రపతి సాంబాజీ నగర్, చెన్నై, కోయంబత్తూర్, డిబ్రూఘడ్, దిమాపూర్, దుర్గాపూర్, ఎర్నాకులం, గాంధీధాం, ఘోరక్పూర్, గుర్గావ్, గువహతి, హిసార్, హౌరా, హుబ్బళ్ళి, హైదరాబాదు, ఇండోర్, ఈటానగర్, జైగావ్, జైపూర్, జలంధర్, జమ్ము, జోధ్పూర్, కడప, కర్నాల్, ఖమ్మం, కోల్హా, కొట్టయం, కర్నూల్, లేహ్, లక్నో, లూథియానా, మధురై, మండి, మంగళూరు, మెహ్సానా, మొహాలి, మైసూర్, నాగ్పూర్, నాసిక్, నెల్లూరు, నేరుల్, కొత్త ఢిల్లీ, నోయిడా, పాట్నా, పూణె, రాయ్పూర్, రాజమండ్రి, రాజ్‌కోట్, రత్నగిరి, సతారా, శివమొగ్గ, శికర్, సిలిగురి, షోలాపూర్, శ్రీనగర్, సూరత్, త్రిస్సూర్, తిరునెల్వేలి, తిరుపతి, ట్రిచ్చి, త్రివేండ్రం, వడోదర, విజయవాడ మరియు విశాఖపట్నంలో ఉన్న అన్ని ఇసుజు అధీకృత సర్వీస్ సదుపాయాలలో ఏర్పాటుచేయబడుతుంది.

## ఐఎఫ్ ఎల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ రైట్స్ ఇష్యూ


వ్యవసాయ వస్తువుల దిగుమతి, ఎగుమతి మరియు వ్యాపారంతో సహా వ్యవసాయ వస్తువుల వ్యాపారంలో నిమగ్నమైన ఐఎఫ్ ఎల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ రూ. 49.14 కోట్ల హక్కుల ఇష్యూ జూన్ 19, 2025న సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభమవుతుంది మరియు జూన్ 30, 2025 వరకు తెరిచి ఉంటుంది. హక్కుల ఇష్యూ ఆకర్షణీయంగా ఒక్కో షేరుకు రూ. 1 ధరతో నిర్ణయించబడింది, ఇది ప్రస్తుత వాటాదారులకు కంపెనీలో తమ ఈక్విటీని పెంచుకునే అవకాశాన్ని అందిస్తుంది. జూన్ 9, 2025న జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డు హక్కుల ఇష్యూను పరిశీలించి ఆమోదించింది. అంతకుముందు, డిసెంబర్ 30, 2024న కంపెనీ డైరెక్టర్ల బోర్డు మరియు మార్చి 07, 2025న డ్రాఫ్ట్ లెటర్ ఆఫ్ ఆఫర్‌ను రూ. మే 19, 2025 నాటి లేఖ ద్వారా బిఎస్ ఏల్ లిమిటెడ్ నుండి రూ. 50.00 కోట్లు (రూపాయలు యాభై కోట్లు) మరియు 'ఇన్ ప్రిన్సిపల్ అప్రూవల్' అందినట్లు తెలుస్తుంది.
జూన్ 13, 2025 నాటికి ఈక్విటీ షేర్లను కలిగి ఉన్న వాటాదారులు, ప్రతి 91 పూర్తిగా చెల్లించిన ఈక్విటీ షేర్లకు 60 రైట్స్ ఈక్విటీ షేర్ల నిష్పత్తిలో హక్కుల షేర్లకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆన్-మార్కెట్ ఈర్ ఈలను త్యజించడానికి చివరి తేదీ జూన్ 24, 2025.
ఈ మూలధన సేకరణ కొత్తగా నియమితులైన మేనేజింగ్ డైరెక్టర్ అభిషేక్ ప్రతాప్‌కుమార్ థక్కర్ ఆధ్వర్యంలో కంపెనీ వ్యూహాత్మక దిశను అనుసరిస్తుంది, ఇది కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడం మరియు సేవా సామర్థ్యాలను విస్తరించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## గోదావరిలో ఓలా ఎలక్ట్రిక్ రోడ్ స్టర్ ఎక్స్ డెలివరీలు




దేశంలో అతిపెద్ద ప్యూర్-ప్లే ఈవీ కంపెనీ అయిన ఓలా ఎలక్ట్రిక్, గోదావరిలో దాని రోడ్ స్టర్ ఎక్స్ పోర్ట్‌ఫోలియో మోటర్‌సైకిళ్ల డెలివరీలను ఈరోజు ప్రారంభించినట్లు వెల్లడించిన. దాని రైడ్ ది ఫ్యూచర్ ప్రచారంలో భాగంగా మొదటి 5,000 మంది కస్టమర్లకు రూ. 10,000 విలువైన ఆఫర్‌లను కూడా కంపెనీ ప్రకటించింది. వీటిలో పొడిగించిన వారంటీ, మూవ్‌ఓఎస్‌ం మరియు ఎసెన్షియల్ కేర్ భాగంగా ఉంటాయి.
ఓలా ఎలక్ట్రిక్ చైర్మన్ మరియు ఎండి భవిష్ అగర్వాల్ మాట్లాడుతూ, "స్కూటర్లు కేవలం ప్రారంభం మాత్రమే. రోడ్‌స్టర్ ఎక్స్ అనేది మోటర్‌సైక్లింగ్ విభాగంలోకి మా ప్రవేశాన్ని గుర్తించే ఒక సాహసోపేతమైన ముందడుగు. భవిష్యత్ బైక్‌ను నడపాలనుకునే తరం కోసం రోడ్‌స్టర్ ఎక్స్ భారతదేశంలో రూపొందించబడింది, ఇంజనీరింగ్ చేయబడింది మరియు నిర్మించబడింది. నేటి నుండి డెలివరీలు ప్రారంభమవుతుండటంతో, రోడ్‌స్టర్ ఎక్స్ 2 వీలర్ కేటగిరీలో ఈవీ ల యొక్క నిజమైన సామర్థ్యాన్ని వెల్లడి చేస్తుంది, ఈవీ స్వీకరణ మరియు చఎండ్ ఐస్ ఏజ్ కి వ్యాప్తిని వేగవంతం చేస్తుంది" అని అన్నారు.

## బాంబే సాఫైర్ హిడెన్ జ్యువెల్స్



ఈ ప్రపంచ జిన్ దినోత్సవం, బాంబే సాఫైర్ దేశవ్యాప్తంగా అత్యంత ప్రభావవంతమైన 50 మంది బార్టెండర్లు రూపొందించిన అద్భుతమైన అందమైన ఆఫ్-ది-మెనూ కాక్‌టెయి-ల్‌ల సేకరణ అయిన హిడెన్ జ్యువెల్స్‌తో లీనమయ్యే అందాల ప్రపంచంలోకి అడుగు పెట్టమని ప్రేక్షకులను ఆహ్వానిస్తుంది.
కాశ్మీర్‌లోని దాల్ సరస్సు యొక్క చల్లని నిశ్శబ్దం నుండి జైపూర్ మార్కెట్ల ఉత్సాహభరితమైన సందడి వరకు, ప్రతి హిడెన్ జ్యువెల్ ఒక అద్భుత ప్రదేశం నుండి ప్రేరణ పొందింది - మరియు లీనమయ్యే పానీయం అనుభవంగా రూపాంతరం చెందింది. జాంగాసంగ్ (సోహో హౌస్, ముంబై), ప్రాంతిక్ హల్దార్ (ది బాంబే క్యాంటీన్, ముంబై), నావల్ భట్ (లైర్, న్యూఢిల్లీ), శుభం మెయిస్నామ్ (సైడ్‌కార్, న్యూఢిల్లీ) మరియు మరెన్నో ప్రముఖులచే రూపొందించబడిన ఈ పరిమిత-ఎడిషన్ క్యూరేషన్ వేగాన్ని తగ్గించి ప్రపంచ సౌందర్యాన్ని ఆస్వాదించడానికి మిమ్మల్ని అనుమతించడానికి ఒక ఆహ్వానం.ప్రీమియం వైట్ స్పిరిట్స్ కేటగిరీ లీడ్ అద్ను తివారీ ఇలా పంచుకున్నారు, "భారతదేశం అంతటా, స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో క్షణాలను పాజ్ చేయడానికి, కనుగొనడానికి మరియు నిజంగా ఆస్వాదించడానికి మమ్మల్ని ఆహ్వానించే అనుభవాల కోసం పెరుగుతున్న కోరికను మేము చూస్తున్నాము. హిడెన్ జ్యువెల్స్‌తో, బార్ వెనుక అందం ఎలా కనిపిస్తుందో పునర్నిర్మించే కాక్‌టెయిల్‌లతో మేము ఉన్నతమైన మద్యపాన అనుభవాలను అందిస్తున్నాము - విలువైన జ్ఞాపకాలుగా మారే క్షణాలను గమనించడానికి, మునిగిపోవడానికి మరియు అనుభూతి చెందడానికి మమ్మల్ని బలవంతం చేస్తాము," అన్నారు.


## రంగారెడ్డి జిల్లాలో అమెజాన్ నాల్గవ మోడల్ స్కూల్



హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల వద్ద నూతనంగా పునరుద్ధరించిన తెలంగాణ మోడల్ స్కూల్ , జూనియర్ కళాశాలను ప్రారంభిస్తున్నట్లు అమెజాన్ నేడు వెల్లడించింది.
ఈ ప్రాంతంలో విద్యా విషయ మౌళిక సదుపాయాలను బలోపేతం చేయటంతో పాటుగా కమ్యూనిటీలను శక్తివంతం చేయాలనే అమెజాన్ యొక్క విస్తృత నిబద్ధతలో భాగంగా ఈ కార్యక్రమం చేయబడింది. పునరుద్ధ పరిచిన తరువాత, జిల్లాలో 850 మందికి పైగా విద్యార్థులకు సేవలనందిస్తున్న ఈ పాఠశాల ఇప్పుడు మౌళిక సదుపాయాల కల్పన తో పాటు సివిల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ సౌకర్యాను కలిగి ఉంది. ఈ పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా, 250 మంది భోజనం చేయటానికి కొత్త డైనింగ్ హాల్‌ను అమెజాన్ నిర్మించింది. దీనితో పాటుగా బాస్కెట్‌బాల్ కోర్టును కొత్తగా ఏర్పాటు చేయటమైనది. కొత్త తరగతి గది ఫర్నిచర్‌ను అందించింది , భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం మరియు జీవశాస్త్ర ప్రయోగశాలలతో సహా కీలకమైన సైన్స్ సౌకర్యాలను కల్పించటమైనది. కొత్త పుస్తకాలు, ఫర్నిచర్, డిజిటల్ సాధనాలతో పాటు పాఠశాల లైబ్రరీని పూర్తిగా పునరుద్ధరించటంతో పాటుగా ఆధునిక అభ్యాసానికి మద్దతునందిస్తోంది. చేవెళ్ల నియోజక వర్గ శాసనసభ సభ్యుడు కాలే యాదయ్య బీ అమెజాన్ ఆసియా-పసిఫిక్ రీజియన్ , డేటా సెంటర్ డెలివరీ డైరెక్టర్ అనురాగ్ ఖిల్నాని బీ అమెజాన్ - ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పబ్లిక్ పాలసీ డైరెక్టర్ విక్రమ్ శ్రీధరన్‌బీ అమెజాన్, హైదరాబాద్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆపరేషన్స్ - హైదరాబాద్ క్లస్టర్ లీడర్ శంకర్ శ్రీరామ్ ఎబీ వందలాది మంది స్థానిక గ్రామ ప్రజలు ఈ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

## సెన్సెక్స్ 823 పాయింట్లు, నిఫ్టీ 253 పాయింట్లు చొప్పున నష్టం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల నడుమ ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు ఒడుదొడుకులకు లోనయ్యాయి. కాసేపు లాభాల్లో ట్రేడయిన సూచీలు ప్రధాన షేర్లలో విక్రయాలతో నష్టాల్లోకి జారుకున్నాయి. ఓ దశలో సెన్సెక్స్ ఏకంగా 1000 పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 24,900 దిగువకు చేరింది. చివరకు రెండు ప్రధాన సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి.
సెన్సెక్స్ ఉదయం 82,571.67 పాయింట్ల (క్రితం ముగింపు 82,515.14) వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,523.16-82,661.04 మధ్య కదలాడింది. చివరకు 823 పాయింట్ల నష్టంతో 81,691.98 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 24,825.90 వద్ద కనిష్ఠాన్ని తాకిన నిఫ్టీ చివరకు 253 పాయింట్ల నష్టంతో 24,888 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.60 గా ఉంది
సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, టైటాన్, ఎటర్నల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, ఎల్‌అండ్‌టీ, ఎంఅండ్‌ఎం, హెచ్‌యూఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంక్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ, ఎన్టీపీసీ, ఐటీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. బజాజ్‌ఫిన్‌సర్వ్, ఏషియన్ పెయింట్, టెక్ మహీంద్రా షేర్లు మాత్రమే లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ఔన్సు 3,382 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అహ్మదాబాద్ విమాన ప్రమాదంతో విమానయానరంగ షేర్లు నష్టపోయాయి. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ (ఇండిగో) షేర్లు 3 శాతం పైగా క్షీణించాయి. స్పైస్‌జట్ షేరు విలువ 1.78 శాతం మేర పడిపోయింది. మరోవైపు అమెరికా ప్రీమార్కెట్‌లో బోయింగ్ షేర్లు 8 శాతం మేర పతనమయ్యాయి.
కారణాలు ఇవే..
ఎల్‌అండ్‌టీ, ఇన్ఫోసిస్, ఐసీఐసీఐ బ్యాంక్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టాల్లో ముగిశాయి.
ఆసియా మార్కెట్లు నేడు నష్టాల్లో ముగిశాయి. హాంగ్‌సెంగ్ 1.36 శాతం, జపాన్ నిక్కీ 0.65 శాతం, ఆస్ట్రేలియన్ ఏఎస్ఎక్స్ 0.31 శాతం నష్టంతో ముగిశాయి.
కొన్ని రోజులుగా కొనుగోళ్లవైపు మొగ్గుచూపిన విదేశీ సంస్థాగత మదుపర్లు (%ఖీ××%) బుధవారం అమ్మకాలకు దిగారు. రూ.446 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. సూచీలపై ఇది కాస్త ఒత్తిడి పెంచింది.
అమెరికా- ఇరాన్ మధ్య ఉద్రిక్తతల కారణంగా క్రూడ్ ఫ్యూచర్లు 4 శాతం పైగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 2.90 డాలర్లు పెరిగి 69.77 డాలర్లకు చేరింది.

## ఎస్ బిఐ జనరల్ ఇన్సూరెన్స్ డిప్యూటీ సిఈఓ గా మొహమ్మద్ ఆరిఫ్ ఖాన్



ముంబై : భారతదేశంలోని ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన ఎస్ బిఐ జనరల్ ఇన్సూరెన్స్, శ్రీ మొహమ్మద్ ఆరిఫ్ ఖాన్‌ను డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా నియమిస్తున్నట్లు ప్రకటించింది.
మొహమ్మద్ ఆరిఫ్ ఖాన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో 25 సంవత్సరాలకు పైగా విశిష్ట సేవలందించిన అనుభవజ్ఞుడైన బ్యాంకింగ్ నిపుణుడు. బ్యాంకింగ్ మరియు ఆర్థిక సేవలలో విస్తృత శ్రేణి వ్యూహాత్మక మరియు కార్యాచరణ డొమైన్‌లలో ఆయన నైపుణ్యం మరియు నాయకత్వ అనుభవాన్ని కలిగి ఉన్నారు.
ఈ నియామకం గురించి ఎస్ బిఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండి %డ% సిఈఓ నవీన్ చంద్ర ఝా మాట్లాడుతూ, "శ్రీ మొహమ్మద్ ఆరిఫ్ ఖాన్‌ను ఎస్ బిఐ జనరల్ ఇన్సూరెన్స్ నాయకత్వ బృందానికి స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. విభిన్న బ్యాంకింగ్ విధులలో ఆయనకున్న అపార అనుభవం, బలమైన వ్యూహాత్మక నైపుణ్యం మరియు వ్యాపారంపై లోతైన అవగాహన, కంపెనీని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మేము ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లేటప్పుడు, కస్టమర్ విలువను పెంచేటప్పుడు మరియు జనరల్ ఇన్సూరెన్స్ పరిశ్రమలో మా స్థానాన్ని మరింత బలోపేతం చేసేటప్పుడు ఆయనతో కలిసి పనిచేయడానికి నేను ఎదురుచూస్తున్నాను." అన్నారు.
తన నియామకం గురించి మొహమ్మద్ ఆరిఫ్ ఖాన్ మాట్లాడుతూ, "ఎస్ బిఐ జనరల్ ఇన్సూరెన్స్ కుటుంబంలో భాగమైనందుకు నేను సంతోషంగా ఉన్నాను. భారతదేశ జనరల్ ఇన్సూరెన్స్ రంగం పరివర్తనాత్మక వృద్ధికి అపారమైన సామర్థ్యాన్ని అందిస్తుంది మరియు ఎస్ బిఐ జనరల్ నాయకత్వం వహించడానికి నేను గొప్ప అవకాశాన్ని చూస్తున్నాను. ఉన్నతమైన కస్టమర్ అనుభవాన్ని నిర్మించడం, లాభదాయకమైన వృద్ధిని అందించడం, అభివృద్ధి చెందుతున్న అవసరాలకు వినూత్న ఉత్పత్తులను పరిచయం చేయడం మరియు తక్కువ సేవలందిస్తున్న మార్కెట్లలో మా అడుగుజాడలను విస్తరించడం కోసం నేను ఎదురు చూస్తున్నాను. మా కస్టమర్‌లు, వాటాదారులు మరియు మేము సేవలందించే కమ్యూనిటీలకు అర్థవంతమైన విలువను సృష్టించడంపై నా దృష్టి ఉంటుంది." అన్నారు.

## కెఎల్‌హెచ్ క్యాంపస్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్



కెఎల్‌హెచ్ అజీజ్‌నగర్ హైదరాబాద్ జూన్ 16 నుండి 20, 2025 వరకు "డిజిటల్ యుగంలో ఇంగ్లీష్ క్లాస్‌రూమ్: అవకాశాలు మరియు సవాళ్లు" పేరిట ఐదు రోజుల పాటు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ను నిర్వహించడానికి సర్వం సిద్ధం అయింది. కెఎల్‌హెచ్ లోని ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ ద్వారా నిర్వహించబడుతున్న ఈ విద్యా కార్యక్రమం, హైదరాబాద్‌లోని ఇంగ్లీష్, ఇంగ్లీష్ మరియు ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ లోని లిటరేచర్స్ విభాగం మరియు వరంగల్‌లోని ఎన్ ఐటి లోని హ్యూమానిటీస్ మరియు సోషల్ సైన్సెస్ విభాగంతో కలిసి నిర్వహించబడుతోంది.
డిజిటల్ పురోగతి ద్వారా వేగంగా అభివృద్ధి చెందుతున్న విద్యా వాతావరణంలో సమ-ర్థవంతంగా పాల్గొనడానికి అధ్యాపకులు మరియు పరిశోధనా పండితులకు అవసరమైన జ్ఞానం, సాధనాలు మరియు వ్యూహాలను అందించడానికి ఈ కార్యక్రమం రూపొందించబడింది. డిజిటల్ సాధనాలను ఆంగ్ల విద్యలో అనుసంధానించడంలో అవకాశాలు మరియు సవాళ్లను అన్వేషించడం లక్ష్యం, ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు అభివృద్ధి చెందుతున్న బోధనా పద్ధతులను విమర్శనాత్మకంగా ప్రతిబింబించడానికి ఒక వేదికను అందిస్తుంది.
కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవిష్ మాట్లాడుతూ, "వేగవంతమైన సాంకేతిక పురోగతి నేపథ్యంలో, విద్యావేత్తలు స్వీకరించడమే కాకుండా ఉద్దేశ్యంతో నడిపించాలి. డిజిటల్ కోణంలో తరగతి గదిని పునరావిష్కరించుకోవటానికి అవసరమైన కీలకమైన సాధనాలు మరియు నైతిక అవగాహనతో అధ్యాపకులను శక్తివంతం చేయడానికి ఇటువంటి కార్యక్రమాలు రూపొందించబడ్డాయి.
కెఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. రామకృష్ణ, ఇంగ్లీష్ విభాగం కన్వీనర్ మరియు హెడ్ డాక్టర్ క్రాంతి ప్రియా ఓరుగంటితో పాటు, అంకితభావంతో కూడిన అధ్యాపకులు మరియు సిబ్బంది, కేంద్రీకృత మరియు ప్రభావవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించడానికి జాగ్రత్తగా పనిచేస్తున్నారు.

# గ్రీన్‌కో సమ్మిట్ 2025



హైదరాబాద్ : గ్రీన్కో సమ్మిట్ 2025, సిఐఐ గ్రీన్‌కో కౌన్సిల్ నిర్వహణలో, హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో 12 జూన్ 2025న జరిగింది. "బియాండ్ కమిట్మెంట్స్: స్కేలింగ్ నెట్ జీరో యాక్షన్ ఫర్ 2030 అండ్ బియాండ్" అనే ఇతివృత్తం కింద జరిగిన ఈ సదస్సు, పారిశ్రామిక రంగంలో హరిత ఆవిష్కరణలు, సుస్థిర అభివృద్ధిపై దృష్టి సారిస్తూ భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా 1,000 మందికి పైగా పరిశ్రమ నాయకులు, పాలసీ మేకర్లు, పర్యావరణ నిపుణులు పాల్గొన్నారు.
హైదరాబాద్‌లో జరిగిన గ్రీన్‌కో సమ్మిట్ 2025 రెండు రోజుల శిఖరాగ్ర సమావేశంగా కొనసాగి, పరిశ్రమల అనుభవజ్ఞులు, విధాన నిర్ణేతలు, చీఫ్ సస్టైనబిలిటీ ఆఫీసర్లు టెక్నాలజీ ప్రొవైడర్లు మరియు పర్యావరణ నిపుణులు మధ్య విజన్ చర్చలు, రంగాల మధ్య సహకారం మరియు నాలెడ్జ్ ట్రాన్స్‌ఫర్‌కు వేదికగా నిలిచింది. నెట్-జీరో వ్యూహాలు, డీకార్బనైజేషన్ మార్గాలు, ఈఎస్‌జి సమీకరణ, సర్క్యులర్ ఎకానమీ పద్ధతులు వంటి కీలక అంశాలపై 100 మందికి పైగా ప్రముఖులు ప్రసంగించారు. ఈ కార్యక్రమం వాతావరణ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో భారతీయ పరిశ్రమ పాత్రను బలోపేతం చేసింది.
హైదరాబాద్‌లో జరిగిన గ్రీన్‌కో సమ్మిట్ 2025 లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రాష్ట్ర స్థాయిలో పచ్చదనం మరియు పరిశుభ్ర పారిశ్రామిక అభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రీన్‌కో సమ్మిట్ 2025కు ఆతిథ్యం ఇవ్వడం తెలంగాణకు గౌరవంగా భావిస్తున్నాం. పరిశుభ్రమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. మా ప్రగతిశీల విధానాలు క్లీన్ టెక్నాలజీల స్వీకరణను వేగవంతం చేయడమే కాక, వనరుల సామర్థ్యాన్ని మెరుగుపరచడంలోనూ, ఆవిష్కరణ ఆధారిత స్థిరమైన అభివృద్ధిని సాధించడంలోనూ దోహదపడుతున్నాయి."
"భారతదేశ హరిత మార్పులో తెలంగాణ కీలక పాత్ర పోషించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ భాగస్వామ్య దృష్టిని ముందుకు తీసుకెళ్లడంలో గ్రీన్‌కో ప్లాట్‌ఫారమ్ కీలక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. కాలుష్య నియంత్రణ బోర్డు మరియు సిఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్ కలిసి మరిన్ని సంస్థలను గ్రీన్‌కో రేటింగ్ సిస్టమ్‌లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని నేను కోరుకుంటున్నాను ." అన్నారు.
గ్రీన్కో సమ్మిట్ ఛైర్మన్ మరియు సిఐఐ గ్రీన్‌కో కౌన్సిల్ ఛైర్మన్ ప్రదీప్ భార్గవ, మాట్లాడుతూ , నేటి పారిశ్రామిక రంగం ఆవశ్యకంగా కట్టుబాట్ల నుండి కొలవగల, ప్రభావవంతమైన చర్యలవైపు దృష్టి మార్చాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. "గ్రీన్‌కో ఫ్రేమ్‌వర్క్ ఇప్పటికే 1500కి పైగా పారిశ్రామిక యూనిట్లు మరియు కంపెనీలకు 'అను-సరణకు మించిన' దిశలో ఆలోచించేందుకు మార్గనిర్దేశం చేసింది ఆయన చెప్పారు.

## క్లియర్‌ట్రిప్ డేటా జెన్ జి బోల్డ్ న్యూ ట్రావెల్ ప్లేబుక్




బెంగళూరు : ఫ్లిప్‌కార్ట్ కంపెనీ మరియు భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆన్‌లైన్ ట్రావెల్ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్‌లలో ఒకటైన క్లియర్‌ట్రిప్, జెన్ జి ప్రయాణికులు భారతీయ ప్రయాణ తీరును ఎలా పునర్నిర్మిస్తున్నారో వెల్లడి చేస్తూ తమ తాజా నివేదిక ప్రయాణం, జెన్ జి మార్గం: సోలో, డిజిటల్ వారివైన నిబంధనలపై! (ట్రావెల్, ది జెన్ జి వే : సోలో , డిజిటల్ ఆన్ దేయిర్ టర్మ్స్ ) నుండి కొత్త సమాచారంను విడుదల చేసింది. బలమైన డిజిటల్ మరియు ఆకాంక్షాత్మక మనస్తత్వంతో, ఈ విభాగం, స్వేచ్ఛ , వశ్యత , సౌకర్యం మరియు వ్యక్తిగత స్వేచ్ఛ కోసం ఖర్చు చేయడానికి సంసిద్ధతను ప్రతిబింబించే నూతన యుగ ప్రయాణ ప్రవర్తనలను ఎక్కువగా అవలంబిస్తోంది.
"జెన్ జి ప్రయాణికులు ప్రయాణ నియమాలను తిరిగి వ్రాస్తున్నారు. వారికి, ప్రయాణమంటే కేవలం విరామం కాదు, జీవనశైలి ఎంపిక , స్వీయ వ్యక్తీకరణ యొక్క ఒక రూపం" అని క్లియర్‌ట్రిప్ ప్రతినిధి అన్నారు. "వారు స్వతంత్రులు, డిజిటల్‌గా అవగాహన కలిగి ఉంటారు మరియు వ్యక్తిగతీకరించిన, సౌకర్యవంతమైన అనుభవాల కోసం ఖర్చు చేయడానికి చాలా ఇష్టపడతారు, తరచుగా సాంప్రదాయ సమూహ ప్రయాణాల కంటే సోలో లేదా సముచిత ప్రయాణాన్ని ఇష్టపడతారు" అని అన్నారు.

## హర్ ఘర్ యోగా ఇనిషియేటివ్ ను ప్రారంభించిన హబిల్డ్

హైదరాబాద్ : భారతదేశంలోని మొట్టమొదటి అలవాటు నిర్మాణ వేదిక అయిన హబిల్డ్ తన తాజా చొరవ హర్ ఘర్ యోగాను ప్రారంభించినట్లు ప్రకటించింది. 2025 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ అనే ఇతివృత్తాన్ని స్వీకరించిన ఈ చొరవ, సమగ్ర శ్రేయస్సు కోసం ప్రపంచ పిలుపుతో సమలేఖనం చేయబడింది.

100ం దేశాలలో 1 కోటి కంటే ఎక్కువ మంది పాల్గొనే అభివృద్ధి చెందుతున్న సమాజంతో, హబిల్డ్ ఇప్పుడు ప్రతి ఇంటికి యోగా శక్తిని తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఐఐటి పూర్వ విద్యార్థి, ప్రభుత్వ సర్టిఫైడ్ యోగా నిపుణుడు మరియు హబిల్డ్ సహ వ్యవస్థాపకుడు సౌరభ్ బోత్రా నేతృత్వంలో, ఈ చొరవ స్థిరత్వం, ప్రాప్యత మరియు వెల్నెస్ అనే ఆలోచనను భాగస్వామ్య, ప్రపంచ అభ్యాసంగా ప్రోత్సహిస్తుంది. హరి ఘర్ యోగా చొరవ అనేది పనితీరుతో ప్రయోజనాన్ని మిళితం చేసే పెద్ద-స్థాయి, డిజిటల్-ఫస్ట్ అవుట్‌రీచ్‌గా భావించబడింది.

హాబిల్డ్ సిఈఓ మరియు సహ వ్యవస్థాపకుడు సౌరభ్ బోత్రా మాట్లాడుతూ, "యోగా ఒక పనిలాగా లేదా ఒక రోజు వేడుకలాగా భావించకూడదు. హర్ ఘర్ యోగాతో, మేము యోగా ద్వారా ఆరోగ్యాన్ని అందుబాటులోకి, ఉచితంగా మరియు ముఖ్యంగా స్థిరంగా మారుస్తున్నాము. యోగాను రోజువారీ అలవాటుగా మార్చడమే మా లక్ష్యం. 21 రోజుల శక్తిని అనుభవించడానికి మరియు మార్పును స్వయంగా చూడమని మేము ప్రతి భారతీయుడిని ఆహ్వానిస్తున్నాము." అన్నారు.

## 7000 కంపెనీస్ లో స్విగ్గీ కార్పొరేట్ రివార్డ్స్ కా

భారతదేశపు ప్రముఖ ఉపయోగకరమైన, అవసరమైనప్పుడు అందచేసే వ్యవస్థ, తమ కార్పొరేట్ రివార్డ్స్ కార్యక్రమాన్ని స్విగ్గీ లిమిటెడ్ ప్రారంభించింది. దేశవ్యాప్తంగా ఉన్న పని చేసే ప్రొఫెషనల్స్ కు చేర్చబడిన విలువ, సౌకర్యం, ఆనందాన్ని తీసుకురావడానికి రూపొందించబడిన మొదటి విలక్షణమైన కార్యక్రమం ఇది. భారతదేశంలో 7000 కంపెనీల్లో తాము కార్పొరేట్ రివార్డ్స్ ప్రోగ్రాంను ప్రారంభించామని స్విగ్గీ తెలియచేసింది. ఈ కార్యక్రమం కోసం స్విగ్గీకి ఎంతో ప్రతిస్పందన లభించింది మరియు 2025 చివరి నాటికి ఈ కార్యక్రమాన్ని 15,000ం సంస్థలకు విస్తరించే ప్రక్రియలో సంస్థ నిమగ్నమైంది. ఈ కార్యక్రమం ద్వారా, భాగస్వామి కంపెనీస్ ఉద్యోగులు స్విగ్గీ యాప్ పై తమ అధికారిక పని కోసం వినియోగించే ఇమెయిల్ అడ్రెస్ ను ధృవీకరించడం ద్వారా ప్రత్యేకమైన ఆఫర్ల శ్రేణిని పొందవచ్చు. కార్పొరేట్ రివార్డ్స్ కార్యక్రమం ప్రస్తుతం దేశంలోని ఢిల్లీ, , ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, నోయిడా, పూణె మరియు కొల్ కత్తా సహా ప్రముఖ 10 కార్పొరేట్ వేదికల్లో కంపెనీల్లో అమల్లో ఉంది. రాబోయే వారాల్లో స్విగ్గీ కార్పొరేట్ రివార్డ్స్ కార్యక్రమానికి మరిన్ని ప్రయోజనాలు మరియు ప్రోత్సాహకాలు చేర్చనుంది.

దీపక్ మలూ, వైస్ ప్రెసిడెంట్-ఫుడ్ స్ట్రాటజీ, కస్టమర్ ఎక్స్ పీరియెన్స్ అండ్ న్యూ ఇనీషియేటివ్స్, మ్లాడుతూ , "వివిధ వయస్సులకు చెందిన పని చేసే ప్రొఫెషనల్స్ కోసం మెరుగుపరచబడిన, అత్యంత సంబంధిత, జీవనశైలి-సమీకృత అనుభవం అందించడానికి కార్పొరేట్ రివార్డ్స్ కార్యక్రమం స్విగ్గీ వారి నిబద్ధతను తెలియచేస్తుంది. తీరికలేని రోజున నమ్మకమైన లంచ్ ఆప్షన్స్ కోసం ఎదురుచూసే పని చేసే ప్రొఫెషనల్స్ కోసం కావచ్చు, విజయవంతమైన ప్రాజెక్ట్ ను సంబరం చేసే టీమ్ కావచ్చు, కొన్ని గంటలు తరువాత సౌకర్యవంతమైన ఆహారాన్ని కోరుకునే లేట్-నైట్ పని చేసే వారు కావచ్చు, స్నేహితులతో కలిసి వారాంతంలో గెట్-టుగెదర్ కు ప్రణాళిక చేసే వారు , మ్యాచ్ జరుగుతున్న రోజు స్నేహితులతో కలిసి క్రికెట్ ఆనందించే వారి కోసం, స్విగ్గీ కార్పొరేట్ రివార్డ్స్ కార్యక్రమం అనుభవాన్ని మరింత బహుమానపూర్వకంగా మరియు అందుబాటులో ఉండే ధరలకు అందిస్తోంది. తీరిక లేని షెడ్యూల్స్ కలిగిన వారి కోసం రూపొందించబడిన ప్రత్యేకమైన ఆఫర్లతో, మేము ప్రజలు సమయం ఆదా చేయడానికి, డబ్బు ఆదా చేయడానికి, మరియు వారు పనితో తీరిక లేకుండా ఉన్నా కూడా ఆహారాన్ని ఆనందంగా అనుభవించడానికి సహాయపడుతున్నాం." అన్నారు.

## అంతర్జాతీయ మోటార్ స్పోర్ట్స్ లో రేమండ్ గ్రూప్



ముంబై : ప్రముఖ వైవిధ్యభరితమైన సమ్మేళనాలలో ఒకటైన రేమండ్ గ్రూప్, ఫార్ములా 2లో మొనాకో గ్రాండ్ ప్రిక్స్‌లో కుష్ మైనీ సంచలనాత్మక విజయాన్ని జరుపుకోవడానికి ముంబైలోని జేకె హౌస్‌లో ప్రత్యేక మీడియా సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని రేమండ్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఫెరారీ ఛాలెంజ్ సిరీస్ లో పోడియం ఫినిషింగ్‌లతో అనుభవజ్ఞుడైన మోటార్‌స్పోర్ట్ ఔత్సాహికుడు గౌతమ్ సింఘానియా నిర్వహించారు. రేమండ్ గ్రూప్‌లో సీనియర్ ఎగ్జిక్యూటివ్ అయిన గౌతమ్ మైనీ సమక్షంలో సింఘానియా కుష్‌ను సత్కరించారు.



# మరణించిన వారికి టాటా గ్రూప్! భారీ ఎక్స్‌గ్రేషియా

ఢిల్లీః యావత్ దేశం ఉలిక్కిపడేలా ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకుంది. గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్లైనర్ విమానం కుప్పకూలిపోయింది. లండన్కు వెళ్తున్న విమానం నగరంలోని మేఘాని ప్రాంతంలోని ఓ మెడికల్ కాలేజీ హాస్టల్పై కూలిపోయింది. ఆ సమయంలో భారీ పేలుడు సంభవించింది. గాల్లోకి భారీ ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి.
డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ప్రకారం.. విమానంలో 241 మంది ఉన్నారు. అందులో 230 మంది ప్రయాణికులు, 2 పైలట్లు, 10 మంది క్యాబిన్ సిబ్బంది ఉన్నారు. విమానం కెప్టెన్ సుమీత్ సభర్వాల్, ఫస్ట్ ఆఫీసర్ క్లైవ్ కుందర్ ఆధ్వర్యంలో ఉంది. కాగా ఈ ప్రమాదంలో మరణించిన వారికి టాటా గ్రూప్ భారీ ఎక్స్గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి పరిహారం ఇవ్వనున్నట్లు టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ ప్రకటించారు. అలాగే విమాన ప్రమాద సమయంలో దెబ్బ తిన్న మెడికల్ కాలేజీ బిల్డింగ్ ను కూడా పునర్నిస్తామని కూడా తెలిపారు.

# అహ్మదాబాద్‌లో కూలిన విమానం

- లోపల 242 మంది ప్రయాణి కులు
- చాలా మంది మరణించినట్టు చెపుతున్న అధికారులు
- మెడికల్ కాలేజ్ హాస్టల్పై విమానం కూలటంతో విద్యార్థుల మరణాల పై ఆరా
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్రపతి, ప్రధాని
- ఘటనా స్థలికి మంత్రి రామ్మోహన్ నాయుడు
- ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షిస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా

అహ్మదాబాద్ : గుజరాత్లోని అహ్మదాబాద్ ఎయిర్పోర్టు సమీపంలో ఎయిర్ఇండియా విమానం కూలిపోయింది. విమానం ప్రమాదానికి గురైన సమయంలో ఇద్దరు పైలట్లు, 10 మంది క్యాబిన్ సిబ్బందితో సహా 242 మంది ఉన్నారు. ఈ మేరకు అధికారులు వెల్లడించారు. విమాన పైలెట్ కెప్టెన్ సుమీత్ సభర్వాల్కు 8200 గంటల పాటు విమానం నడిపిన అనుభవం ఉన్నట్లు తెలిపారు. ఎయిర్ఇండియా బి787 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఘటన జరిగింది.
అహ్మదాబాద్లోని మేఘనినగర్ ప్రాంతానికి సమీపంలోని ధార్పూర్ వద్ద ప్రమాదం జరిగింది. ఘటన అనంతరం విమానం నుంచి భారీ పొగలు రావడంతో అటు ఎయిర్ఇండియా, ఇటు ఎయిర్పోర్టు అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రమాదానికి గల కారణాన్ని అధికారులు ఇంకా నిర్ధారించలేదు. ఎన్డీఆర్ఎఫ్, బీఎస్ఎఫ్ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలను చేపట్టాయి. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్(ఏటీసీ) అధికారులు చెప్పిన వివరాల ప్రకారం, అహ్మదాబాద్ నుంచి మధ్యాహ్నం 1.39 గంటలకు రన్వే 23 నుంచి బయలు దేరింది. కొద్ది సేపటి తర్వాత విమానం ఏటీసీకి అందుబాటులోకి రాలేదు. విమానం నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఎయిర్పోర్టు సమీపంలోనే విమానం కూలిపోయినట్లు అధికారులు గుర్తించారు.

**పటేల్ విమానాశ్రయం మూసివేత**

విమానం ప్రమాదంపై సర్దాల్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయ వర్గాలు స్పందించాయి. అహ్మదాబాద్ నుంచి లండన్, గాట్విక్కు బయలుదేరిన ఏఐ 171 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానాశ్రయం సమీపంలో ప్రమాద గురైనట్లు వెల్లడించింది. ప్రమాదం నేపథ్యంలో పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేసినట్లు చెప్పింది. తదుపరి నోటీసు వచ్చేవరకు అన్ని విమాన కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేసినట్లు వెల్లడించింది.

**సీఎంతో మాట్లాడిన అమిత్ షా**

ఈ ప్రమాదంపై గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్తో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారు. ఘటన తర్వాత అహ్మదాబాద్ చుట్టుపక్కల ఉన్న అన్ని ఆసుపత్రులను అప్రమత్తం చేశారు.

**ప్రమాదంపై వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నా :** కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడుఅహ్మదాబాద్లో జరిగిన విమాన ప్రమాదం గురించి తెలిసి షాక్ గురైనట్లు పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ప్రమాదంపై తాము అత్యంత అప్రమత్తంగా ఉన్నామన్నారు. వ్యక్తిగతంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. అన్ని విమానయాన, అత్యవసర ప్రతిస్పందన సంస్థలను సమన్వయంతో సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.



**మెడికల్ కాలేజ్ హాస్టల్పై కూలిన విమానం**

'విమానం మేఘాని సమీపంలోని బీజే మెడికల్ కాలేజ్ హాస్టల్ మెస్పై పడింది. ఈ విషయం తెలియగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, వైద్య బృందాలు అక్కడకు చేరుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. గాయపడిన పలువురు విద్యార్థులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించాం. ఇప్పటికే మేము 70 నుంచి 80 శాతం ఏరియాను క్లియర్ చేశాం. ప్రస్తుతం సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి' అని ఓ సీనియర్ పోలీసు అధికారి తెలిపారు.
'విమానం మెడికల్ కాలేజ్ హాస్టల్ మెస్పై పడింది. వెంటనే బిల్డింగ్లో మంటలు వ్యాపించాయి. దీనితో అక్కడ ఉన్న 15 మంది జూనియర్ డాక్టర్లు తీవ్రంగా గాయపడ్డారు. ఇంకా చాలా మంది లోపల ఉన్నారు. వారు మృతి చెందే అవకాశం ఉంది' అని స్థానికులు చెబుతున్నారు.

**మాటలు రావట్లేదు: రాష్ట్రపతి ముర్ము**

అహ్మదాబాద్లో జరిగిన విమాన ప్రమాదం గురించి తెలిసి తీవ్రంగా కలత చెందినట్లు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. "ఇది హృదయ విదారకర ఘటన. దీనిపై మాటలు రావట్లేదు. ఈ క్లిష్ట సమయంలో దేశం బాధితులకు తోడుగా నిలుస్తుంది" అని ముర్ము హామీ ఇచ్చారు.

**హృదయ విదారక ఘటన :ప్రధాని మోడీ**

అహ్మదాబాద్లో జరిగిన విషాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ప్రధాని మోదీ తెలిపారు. "ఈ హృదయ విదారక ఘటన మాటలకందని విషాదం. ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. సహాయక చర్యలపై మంత్రులు, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా" అంటూ ప్రధాని మోదీ పోస్ట్ పెట్టారు.

'కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి' రాహుల్ గాంధీ

"విమాన ప్రమాదం వార్త వినగానే హృదయం ముక్కలైంది. బాధిత కుటుంబాల ఆవేదన వర్ణణాతీతం. ఈ క్లిష్ట సమయంలో ప్రతి క్షణం, ప్రతి క్షణం విలువైనదే. సహాయకచర్యలు వేగంగా జరగాలి. క్షేత్రస్థాయిలో ఎలాంటి సాయం చేయడానికైనా కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి" అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.

**పరిస్థితిని సమీక్షించిన షా**

ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ పటేల్తో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. ఈ మేరకు ఎక్స్లో పోస్టు చేశారు. విమాన ప్రమాదంలో అనేక మంది మృతిచెందారనే వార్త తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని కేంద్ర వైద్యశాఖ మంత్రి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొన్నారు. క్షతగాత్రులకు అందుతున్న సేవల గురించి గుజరాత్ వైద్యశాఖ మంత్రిని అడిగి తెలుసుకున్నానని ఎక్స్లో పోస్టు చేశారు. సహాయక చర్యల్లో పాల్గొనాలని బీజేపీ కార్యకర్తలను కోరారు.



విమాన ప్రమాద ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్స్లో పోస్టు చేశారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు ఆ దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. విమాన ప్రమాద గురించి తెలుసుకొని షాక్కు గురయ్యానని విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు.

**ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి**

మరోవైపు, అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. విమాన ప్రమాదంపై జర్మనీ విదేశాంగ మంత్రి జోహన్ వాడేఫుల్ విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నట్టు ఎక్స్లో పోస్ట్ చేశారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై భారత్లోని చైనా రాయబారి జు ఫీహాంగ్ విచారం వ్యక్తం చేశారు. ప్రయాణికుల కుటంబాలకు సంఘీభావం ప్రకటించారు. విమాన ఘటనపై ఫ్రాన్స్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలిపుతున్నట్టు భారతదేశంలోని ఫ్రెంచ్ రాయబారి థియరీ మాథౌ ఎక్స్లో పోస్ట్ చేశారు. బాధిత కుటుంబాలకు,సన్నిహితులకు భారత్లోని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ సానుభూతి తెలిపారు. ఈ విషాదకర ఘటన కలచివేసిందని పేర్కొన్నారు.

**విషాదకరమైన ప్రమాదం**

గుజరాత్లోని అహ్మదాబాద్లో జరిగిన విమాన ప్రమాదంపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. ఇది చాలా విషాదకరమైన ప్రమాదం అని, ఇందులో చాలా మంది ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. "ఇది చాలా విషాధకరమైన ప్రమాదం. మేము చాలా మందిని కోల్పోయాం. బాధిత కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం." అని - విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, చెప్పారు ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా డ్రీమ్లైనర్ బోయింగ్ 787 విమానంలో 12 మంది సిబ్బందితో సహ 242 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. కానీ ఈ ప్రమాదంలో ఎవరూ బతికే అవకాశం లేదని అహ్మదాబాద్ పోలీసులు చెబుతున్నారు.

**ఫ్లైట్ క్రాష్పై ఏఏఐబీ దర్యాప్తు**

గుజరాత్లోని అహ్మదాబాద్లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) దర్యాప్తు చేయనున్నట్లు ఓ అధికారి తెలిపారు. ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా డ్రీమ్లైనర్ బోయింగ్ 787 విమానంలో 12 మంది సిబ్బందితో సహా 242 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.
'ఏఏఐబీ డెరెక్టర్ జనరల్, ఏజెన్సీలోని ఇన్వెస్టిగేషన్ డైరెక్టరర్ సహా ఇతర అధికారులు ఇప్పుడు అహ్మదాబాద్ బయలుదేరుతారు' అని సదరు అధికారి తెలిపారు. ర విమానయాన మంత్రిత్వశాఖ కింద పనిచేసే ఏఏఐబీ - భారత గగనతలంలో ప్రయాణించే విమానాల భద్రతకు, అలాగే ఇండియన్ ఎయిర్ స్పేస్లో జరిగే విమాన ప్రమాదాలకు, తీవ్రమైన ఘటనలకు బాధ్యత వహిస్తుంది.
వాటిపై సమగ్ర దర్యాప్తు చేస్తుంది. ఇకపై ఇలాంటి ప్రమాదాలు జరగకుండా భద్రతను మెరుగుపరిచేందుకు తగిన చర్యలను సూచిస్తుంది.

**ఇనీషియల్ రిపోర్ట్!**

'విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదికలు మాకు అందాయి. మరింత సమాచారం సేకరించడానికి మేము కృషి చేస్తున్నాం' అని బోయింగ్ ఒక ప్రకటనలో తెలిపింది.

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

మరోవైపు ప్రమాద ఘటనపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది పౌరవిమానయానశాఖ. ఇందుకోసం 011-24610843, 9650391859 నంబర్లను సంప్రదించాలని సూచించింది. గుజరాత్ ప్రభుత్వం సైతం 079-232-51900, 9978405304 నంబర్లు ఏర్పాటు చేసింది. విమానయాన సంస్థ ఎయిరిండియా 1800 5691 444 నంబరు అందుబాటులోకి తీసుకొచ్చింది.

## విమాన ప్రమాదం లో మృత్యుంజయుడు

11 ఏ సీట్ ప్రయాణికుడు రమేష్ ఒక్కడే బతికాడు




అహ్మదాబాద్ : అహ్మదాబాద్లో ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణిస్తున్న అందరూ మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు. కానీ, ఒక్క వ్యక్తి మాత్రం ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటినట్లు సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. విమానంలోని 11ఏ సీటులో కూర్చున్న ప్రయాణికుడు 38 ఏళ్ల విశ్వస్ కుమార్ రమేష్ ప్రమాదం జరిగిన తర్వాత సురక్షితంగా ప్రాణాలతో బయటపడి.. శిథిలాల నుంచి బయటికి నడుచుకుంటూ వస్తున్న వీడియో కూడా ప్రస్తుతం వైరల్ అవుతోంది. రమేష్ బ్రిటీష్ పౌరుడు.
ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణిస్తున్న వారి బంధువులు అహ్మదాబాద్లోని అసర్వ సివిల్ హాస్పిటల్లో తమ వారి కోసం తీవ్రంగా వెతుకుతుండగా, జనరల్ వార్డులోని మంచంపై రమేష్ పడి ఉన్నాడు. అతను ఘోరమైన ప్రమాదం నుండి బయటపడ్డానని చెప్పాడు. "టేకాఫ్ అయిన ముప్పై సెకన్ల తర్వాత, పెద్ద శబ్దం వచ్చింది. తరువాత విమానం కూలిపోయింది. ఇదంతా చాలా త్వరగా జరిగింది," అని ఛాతీ, కళ్ళు, పాదాలపై గాయాలు అయ్యాయి. అంత పెద్ద ప్రమాదం జరిగితే రమేష్ ఒక్కడే ఎలా బయటపడ్డాడనే విషయంపై పూర్తి క్లారిటీ రావాల్సి ఉంది. దీనిపై అధికారులు విచారణ జరుపుతున్నారు.

## హసీనా కట్టడికి మోడీ అంగీకరించలేదు

- బంగ్లాదేశ్ ప్రభుత్వం పై ఆమె విమర్శలు సరికాదు
- నిలువరించానని భారత ప్రధాని మోదీని కోరినా ఫలితం శూన్యం
- బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్



లండన్ : విద్యార్థుల ఉద్యమంతో పదవి కోల్పోయిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రస్తుతం భారత్లో ఆశ్రయం పొందుతున్నారు. దిల్లీ నుంచే సామాజిక మాధ్యమాల వేదికగా బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంపై ఆమె విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విషయమై తాను భారత ప్రధాని నరేంద్రమోదీతో చర్చించానని ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ ( తెలిపారు. హసీనాను కట్టడి చేయాలని కోరగా.. దానికి మోదీ అంగీకరించలేదని వెల్లడించారు. లండన్లోని చాతమ్ హౌస్లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ యూనస్ ఈ వ్యాఖ్యలు చేశారు.కొన్ని నెలల క్రితం బిమ్స్టెక్ సదస్సులో భాగంగా మోదీతో భేటీ అయిన యూనస్.. భారత ప్రధానితో నాటి సంభాషణను గుర్తుచేసుకున్నారు. "హసీనాకు భారత్లో ఆశ్రయం కల్పించడంపై నేను మాట్లాడను. అది మీ విధానపరమైన నిర్ణయం. కానీ బంగ్లాదేశ్ ప్రజలను రెచ్చగొట్టేలా ఆమె ఆన్లైన్లో ప్రసంగాలు చేస్తున్నారు. దానివల్ల మా దేశంలో ప్రజలు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. ఈ విషయంలో మీరు (భారత ప్రధానిని ఉద్దేశిస్తూ) జోక్యం చేసుకోండి. అలాంటి ప్రకటనలు, ప్రసంగాలు చేయకుండా ఆమెను అడ్డుకోండి" అని మోదీని కోరినట్లు యూనస్ తెలిపారు. దీనికి మోదీ బదులిస్తూ.. "అది సోషల్ మీడియా. దాన్ని నియంత్రించడం సాధ్యం కాదు" అని చెప్పినట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వాధినేత వెల్లడించారు.

**బంగ్లాదేశ్లో రవీంద్రనాథ్ఠాగూర్ పూర్వీకుల ఇంటిపై దాడి**

భారత్తో సత్సంబంధాలే కోరుకుంటున్నాం..
ఈసందర్భంగా భారత్తో ద్వైపాక్షిక సంబంధాల గురించి ఆయన మాట్లాడారు. "ఇది మా పొరుగుదేశం. భారత్తో బలమైన సంబంధాలు ఉండాలని మేం కోరుకుంటున్నాం. వారితో మాకు ఎలాంటి సమస్యా లేదు. కానీ, నకిలీ వార్తల కారణంగా మా ప్రయత్నాలకు ఎక్కడో గండి పడుతోందని అనుమానంగా ఉంది" అని యూనస్ పేర్కొన్నారు.

**వచ్చే ప్రభుత్వంలో నేను ఉండను..**

వచ్చే ఏడాది తొలి అర్ధభాగంలో బంగ్లాదేశ్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. దీనిపైనా యూనస్ స్పందించారు. కొత్తగా ఏర్పడే ప్రభుత్వంలో భాగం కావాలనే ఉద్దేశం గానీ, ఆసక్తి గానీ తనకు లేవన్నారు. ఎన్నికలు సక్రమంగా జరగాలనే తాను కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశ పురోగతికి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

## ప్రమాద సమయంలో విమానం లో 80-90 టన్నుల ఇంధనం

- ఫ్యూయల్ డంప్ చేసే సమయం కూడా లేదు
- దీంతోనే భారీగా ఎగిసిపడిన మంటలు



అహమ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ గాట్విక్ వెళ్తున్న ఎయిర్ ఇండియా 787-8 డ్రీమ్ లైనర్ విమానం టేకాఫ్ అయిన నిమిషాల్లోనే కుప్పకూలింది. విమానం 825 అడుగుల ఎత్తు నుంచి నేలను ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాదం సమయంలో ప్రయాణికులు, విమాన సిబ్బంది కలిపి మొత్తం 242 మంది ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు ప్రారంభించారు.ఇదిలా ఉంటే, ప్రమాదం సమయంలో విమానంలో 80-90 టన్నుల ఇంధనం ఉందని తెలుస్తోంది. దీంతోనే, విమానం నేలను ఢీ కొట్టడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఇది ప్రమాద తీవ్రతను పెంచింది. ప్రమాదం జరిగిన చోట పరిస్థితులు భయానకంగా ఉన్నాయి. విమానం దాదాపుగా బూడిదైంది. పైలట్లు ప్రమాదానికి ముందు ఏటీసీకి అత్యవసరం సందేశం "మేడే" కాల్ చేశారు. దీని తర్వాత విమానం నుంచి ఎలాంటి స్పందన రాలేదని డీజీసీఏ వెల్లడించింది.నిజానికి విమానం నుంచి "ఫ్యూయల్ డంప్" చేసే సమయం కూడా పైలట్లకు లేకుండా పోయింది. టేకాఫ్ సమయంలో ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే, ముందుగా విమానం నుంచి ఇంధనాన్ని గాలిలోనే డంప్ చేస్తారు. కానీ, ఎయిర్ ఇండియా విమానానికి అంత సమయం లేదని వైరల్ అవుతున్న వీడియోలను చూస్తే తెలుస్తోంది. ఈ కారణాల వల్లే ప్రమాద సమయంలో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి.

## విమాన ప్రమాదం మహా విషాదం

- ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు
- బాధ్యులను ఉపేక్షించేది లేదు
- కేంద్ర విమానయాన శాఖ మంత్రి రావెమ్మోహన్ నాయుడు



అహ్మదాబాద్: గుజరాత్లోని అహ్మదాబాద్ విమాన ప్రమాదం మహా విషాదమని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. విజయవాడ నుంచి హుటాహుటిన బయల్దేరి అహ్మదాబాద్ వెళ్లిన ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "ప్రమాద ఘటన నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రధాని మోదీ ఫోన్ చేసి ప్రమాదం గురించి ఆరా తీశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే నేను విజయవాడ నుంచి నేరుగా బయల్దేరి వచ్చాను. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. అన్ని కోణాల్లో లోతైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తాం. అధికారులతో సమావేశం అనంతరం మరిన్ని వివరాలు అందిస్తాం. విమానంలో


# కీలకంగా మారనున్న బ్లాక్ బాక్స్

ఎయిరిండియా ప్రమాద కారణాలు తెలిసే అవకాశం

అహ్మదాబాద్ : ' అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో చాలా మరణాలు సంభవించే అవకాశం ఉందని ప్రభుత్వం వెల్లడించింది. లండన్కి వెళ్తున్న ఎయిర్ ఇండియా 787-8 డ్రీమ్ లైనర్ విమానం టేకాఫ్ అయిన కొన్ని నిమిషాల్లోనే కుప్పకూలింది. వేగంగా నేలను ఢీకొట్టడంతో విమానంలో పేలుడు సంభవించి, మంటలు అంటుకున్నాయి. అయితే, ఇప్పుడు ప్రమాదానికి కారణాలపై దర్యాప్తు ప్రారంభమైంది.
ప్రమాదానికి కారణాలు తెలుసుకోవడానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) విచారణ ప్రారంభించింది. విమానంలో కీలకమైన "బ్లాక్ బాక్స్" దొరికితే కారణాలు తెలిసే అవకాశం ఉంది.

**బ్లాక్ బాక్స్ అంటే ఏమిటి..?**

బ్లాక్ బాక్స్ అనేది విమాన పనితీరు, పైలట్ల మధ్య సంభాషణలను రికార్డ్ చేసే ఒక పరికరం. ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్ పిట్ వాయిస్ రికార్డర్ రెండు భాగాలను బ్లాక్ బాక్సా పరిగణిస్తారు. ఫ్లైట్ డేటా రికార్డర్ విమానం ఎంత ఎత్తులో ఉంది..? ఎంత వేగంతో ప్రయాణిస్తుంది..?, ఫ్లైట్ కంట్రోల్స్ పనితీరును రికార్డ్ చేస్తుంది. ఫ్లైట్ డేటా రికార్డర్ (%ఖీణ=%) ఎత్తు, వేగం, ఇంజిన్ థ్రస్ట్, ఫ్లైట్ పాత్ డేటాతో సహా కీలకమైన టెక్నికల్ పెరామీటర్స్ని నమోదు చేస్తుంది. ఇక కాక్ పిట్ వాయిస్ రికార్డర్ పైలట్ల మధ్య సంభాషణలు, ఏటీసీ నుంచి వచ్చే ఆదేశాలు వంటి వాటిని సేకరిస్తుంది.
బ్లాక్ బాక్స్ దొరికితే విమాన ప్రమాదానికి కారణాలు తెలుసుకోవడం సులువు అవుతుంది. సహజంగా బ్లాక్ బాక్సులు అత్యంత దృఢంగా ఉంటాయి. ఎలాంటి ప్రమాదానైనా తట్టుకుంటాయి. ప్రకాశవంతమైన నారింజ కలర్లో ఉండే ఈ బాక్స్ పేలుళ్ళు, మంటలు, నీటి పీడనాన్ని, హై స్పీడ్ క్రాష్ లను తట్టుకుంటుంది. 25 గంటల సమాచారాన్ని నిల్వ చేస్తుంది.




# పక్షి ఢీ కొనడం వల్లే ఇంజన్లు ఫెయిల్యూర్..?

అహ్మదాబాద్ ప్లేన్ క్రాష్పై నిపుణుల విశ్లేషణ



అహ్మదాబాద్ : అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమానం టేకాఫ్ అయిన కొన్ని నిమిషాలకే కుప్పకూలింది. ఇందులో ప్రయాణిస్తున్న 242 మంది ప్రాణాలు కోల్పోయినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, ఇంకా అధికారిక ధ్రువీకరణ రావాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే, ఇప్పుడు విమాన ప్రమాదానికి కారణాలు ఏంటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. టేకాఫ్ అయిన కొన్ని నిమిషాల్లోనే ఇలా ఎలా కూలిపోయిందనే దానిపై పలువురు వైమానిక రంగ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మాజీ సీనియర్ పైటల్ కెప్టెన్ సౌరభ్ భట్నాగర్ ప్రకారం, ప్రాథమికి పక్షులు ఢీకొట్టడం వల్ల రెండు ఇంజన్లు శక్తిని కోల్పోయినట్లు కనిపిస్తోందని అనుమానం వ్యక్తం చేశారు. టేకాఫ్ బాగానే ఉంది, ల్యాండింగ్ గేర్ పైకి లేపడానికి ముందే, విమానం కిందకు దిగుతున్నట్లు కనిపించింది. ఇది ఇంజన్ ఫెయిల్యూర్ని సూచిస్తోంది. విమానానికి లిఫ్ట్కు కావాల్సిన శక్తి లేకపోవడం వల్లే ఇది జరిగినట్లు తెలుస్తోంది. అయితే, దర్యాప్తు తర్వాతే స్పష్టమైన కారణాలు తెలుస్తాయని అన్నారు. వైరల్ అవుతున్న ఫుటేజ్ ప్రకారం, టేకాఫ్ అసమానంగా జరిగినట్లు కనిపిస్తోంది. విమానం అనియంత్రితంగా కిందకు వచ్చింది, దీంతో పైలట్ మేడే కాల్ చేసినట్లు తెలుస్తోందని ఆయన చెప్పారు.
విమానయాన నిపుణుడు సంజయ్ లాజర్ కూడా ఇదే విషయాన్ని అంగీకరించారు. విమానం టేకాఫ్ అయ్యే శక్తి లేకపోవడం ప్రమాదానికి కారణంగా కనిపిస్తోందని, టేకాఫ్ సమయంలో పక్షులు ఢీకొట్టి ఉంటే, ఇదే జరిగితే 6-7 నిమిషాల తర్వాత పడిపోవడం ప్రారంభమై ఉండొచ్చని అంచనా వేశారు. ఇది చాలా కొత్త విమానం అని చెబుతూనే, 11 ఏళ్ల విమానం కాబట్టి సాంకేతిక సమస్యలు ఉండే అవకాశాలు తక్కువగా అని చెప్పారు.



## అమెరికాకు శత్రువుగా ఉండటం ప్రమాదకరం

- స్నేహితుడిగా ఉండటం ప్రాణాంతకం
- పాక్ ఆర్మీ చీఫ్ని మిలిటరీ పెరేడ్కి ఆహ్వానించిన అమెరికా
- భారత్ మిత్రదేశం అంటూనే పాకిస్తాన్కి ప్రాధాన్యత
- అమెరికా నైజమే వాడుకొని వదిలేయడమంటున్న విశ్లేషకులు



వాషంగ్టన్ అమెరికా ఎప్పుడూ కూడా నమ్మకమైన మిత్రదేశంగా ఉండదనేది మరోసారి బహిర్గతమైంది. అమెరికా మాజీ అగ్రశ్రేణి దౌత్యవేత్త హెన్రీ కిస్సింజర్ ఒకానొక సమయంలో మాట్లాడుతూ.. "అమెరికాకు శత్రువుగా ఉండటం ప్రమాదకరం కావచ్చు, కానీ అమెరికాకు స్నేహితుడిగా ఉండటం ప్రాణాంతకం." అని అన్నారు. ఈ మాటలు ప్రస్తుతం అమెరికాకు చక్కగా సరిపోతాయి. భారత్తో ఒక వైపు వ్యూహాత్మక సంబంధాలు కావాలంటూనే, మరోవైపు పాకిస్తాన్కి ఎక్కడా లేని ప్రాధాన్యత ఇస్తోంది.
పాకిస్తాన్ ఆర్మీ చీఫ్, ఇటీవల ఫీల్డ్ మార్షల్గా పదోన్నతి పొందిన ఆసిమ్ మునీర్ని అమెరికా ఆహ్వానించింది. ఈ వారం వాషింగ్టన్లో జరిగే అమెరికా సైన్యం 250వ వార్షికోత్సవ వేడుకలకు ఆసిమ్ మునీర్ వెళ్తున్నారు. అమెరికా ఆహ్వానం మేరకు శనివారం వాషింగ్టన్ లో జరిగే ఈ మిలిటరీ పెరేడ్కి మునీర్ హాజరుకానున్నారు. భారత్, పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ పర్యటన సాగుతోంది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ వంటి దేశానికి అమెరికా మద్దతు ఇవ్వడం, భారత్-పాకిస్తాన్ని ఒకే తీరుగా చూస్తోంది.
నిజానికి అమెరికాతో స్నేహం అంటేనే కత్తి మీద సాము లాంటిది. నమ్ముకున్న వారిని తన ప్రయోజనాల కోసం నట్టేట ముంచడం దాని నైజం. తన వ్యూహాత్మక ప్రయోజనాల కోసం ఎవరిని ఎప్పుడైనా వాడుకుంటుంది, వదిలేసుకుంటుంది. నిజానికి, చైనాకు అడ్డుకట్ట వేసేందుకు ఇండో-పసిఫిక్ రీజియన్లో తన ప్రయోజనాలను కాపాడుకునేందుకు భారత్-జపాన్-యూఎస్-ఆస్ట్రేలియాతో "క్వాడ్ కూటమి" ఏర్పాటు చేసింది. తన విషయానికి వస్తే మిత్రదేశాలు సాయం చేయాలని చెబుతుంది, కానీ మిత్రదేశాల విషయాలను తన విషయాలుగా ఏనాడు అమెరికా పట్టించుకోదు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత ప్రయోజనాలకు వ్యతిరేకంగా పాకిస్తాన్కి ఐఎంఎఫ్ లోన్ వచ్చేలా చేయడంలో యూఎస్ మద్దతు ఇచ్చింది.
ఇదిలా ఉంటే, అమెరికా టాప్ మిలిటరీ జనరల్ నరల్ మైఖేల్ కురిల్లా మాట్లాడుతూ.. పాకిస్తాన్ "ఉగ్రవాద వ్యతిరేక ప్రయత్నాలు" ఈ ప్రాంతంలో అమెరికా తన లక్ష్యాలను సాధించడంలో సహాయం చేస్తుందని ప్రశంసించారు. పాకిస్తాన్ ను "అద్భుత భాగస్వామి" అని కొనియాడారు. ఉగ్రవాదంపై పోరాటానికి అమెరికాకు పాకిస్తాన్ సహకరిస్తోందని చెప్పాడు. అయితే, భారత్ పాకిస్తాన్ ఉగ్రవాదంపై చేస్తున్న పోరాటాన్ని మాత్రం భారత సొంత విషయంగా భావిస్తోంది. ఇది అమెరికా ద్వంద్వ స్వభావాన్ని చూపిస్తోంది.

suryachitramagazine@gmail.com

సూర్య

హైదరాబాద్
శుక్రవారం
13 జూన్ 2025

సూర్య సినిమా



# "తమ్ముడు" మూవీని ఒక రిఫరెన్స్ గా చెప్పుకుంటారు

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ "తమ్ముడు". దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న "తమ్ముడు" సినిమా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ ను హైదరాబాద్ లో ఘనంగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ - మా సంస్థలో సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ తర్వాత తమ్ముడు మూవీ రిలీజ్ డేట్ ఎప్పుడెప్పుడు అనౌన్స్ చేద్దామా అని ఎదురుచూశాం. ఈ సినిమా కోసం డైరెక్టర్ శ్రీరామ్ వేణు నాలుగేళ్లు కష్టపడ్డాడు. ఈ కథ అనుకున్నప్పుడే విజువల్, సౌండింగ్ కొత్తగా ఉండేలా డిజైన్ చేస్తానని శ్రీరామ్ చెప్పాడు. అన్నట్లుగానే చాలా కష్టపడి చేశాడు. ఈ సినిమా ముద్దుల మామయ్యలా ఉంటుందా అని మన మీడియా మిత్రులు అడుగుతున్నారు. ఇది అక్కా తమ్ముడి మధ్య జరిగే కథ అయితే కొత్త కాన్సెప్ట్ మూవీ. దీనికి



రిఫరెన్స్ లేదు. ట్రైలర్ చూశారు. మీ అందరి నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. రేపు థియేటర్ లోనూ ఇదే రెస్పాన్స్ వస్తుందని, తమ్ముడు మూవీనే ఒక రిఫరెన్స్ గా ఉంటుందని నమ్ముతున్నాం. సిస్టర్ క్యారెక్టర్ ఎవరు అనుకున్నప్పుడు శ్రీరామ్ వేణు యూఎస్ లో ఉన్న లయ గారిని అప్రోచ్ అయి, స్క్రిప్ట్ చెప్పి ఒప్పించాడు. లయ గారు మా సంస్థ ద్వారా మళ్లీ ఇండస్ట్రీకి రావడం హ్యాపీగా ఉంది. కాంతార తర్వాత సప్తమి గౌడను మంచి క్యారెక్టర్ కు సెలెక్ట్ చేశాడు వేణు. నితిన్ కు తమ్ముడు మూవీ చాలా ఇంపార్టెంట్. ట్రైలర్ బాగుందంటూ మన మీడియా మిత్రుల నుంచి ఫోన్స్ , మెసేజెస్ వస్తున్నాయి. మేము ఎగ్జామ్ రాశాం. జూలై 4 న రిజల్ట్ కోసం వెయిట్ చేస్తున్నాం. తప్పకుండా మా మూవీ ఆడియెన్స్ కు నచ్చుతుందని నమ్ముతున్నాం. ప్రేక్షకుల్ని థియేటర్స్ కు తీసుకురావడం కష్టంగా ఉంది. మా ట్రైలర్ నచ్చింది కాబట్టి మీడియా మిత్రులు మా మూవీకి బాగా ప్రచారం కల్పించారు. గత ఆరు నెలల్లో నాలుగైదు సినిమాలు మాత్రమే ఆదరణ పొందాయంటే థియేట్రికల్ గా పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మా డైరెక్టర్, హీరో, ఇతర టీమ్ అంతా ఒక మంచి మూవీ చేసేందుకు కష్టపడ్డారు. థియేట్రికల్ గా ఎంజాయ్ చేయాల్సిన సినిమా తమ్ముడు. మీరు తప్పకుండా మూవీని ఎంజాయ్ చేస్తారు. తమ్ముడు మేకింగ్ టైమ్ లో టెక్నికల్ గా క్వాలిటీ కోసం ఎక్కువ రోజులు షూటింగ్ చేయాల్సివచ్చింది. వేణును పిలిచి అడిగితే ఈ సినిమాకు విజువల్, సౌండ్ క్వాలిటీగా చేస్తున్నామని అన్నాడు. బడ్జెట్ గురించి చెప్పగానే, నేను ఇప్పటినుంచి ఒక్క రూపాయి కూడా డ్రా చేయను అన్నాడు, అలాగే నితిన్ కు ఫోన్ చేసి పరిస్థితి చెబితే రాజు గారు మీరు ఎంత పంపిస్తారో పంపించండి నా రెమ్యునరేషన్ గురించి పెద్దగా డిమాండ్ చేయను అన్నారు. ప్రొడ్యూసర్ పరిస్థితి తెలుసుకుని డైరెక్టర్, హీరో ఇలా సపోర్ట్ చేయడం గొప్ప విషయం. ఇది ఇండస్ట్రీలో కొత్త ఒరవడిని తీసుకురావాలి. సినిమా సక్సెస్ అయితే అందరి రెమ్యునరేషన్స్ పెరుగుతాయి. కానీ ఫ్లాప్ వస్తే నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ నష్టపోతాడు. తమ్ముడు మూవీ ట్రైలర్ కు జెన్యూన్ గా ఎన్ని వ్యూస్ వస్తాయో అంతే చెప్పాలనుకున్నాం. సినిమా కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. తెలుగు సినిమా నెంబర్ 1 పొజిషన్ లో ఉంది. ఈ పొజిషన్ ను కాపాడాలంటే అందరం కష్టపడాలి. ప్రతి సినిమాను జెన్యూన్ గా ఆడియెన్స్ ముందుకు తీసుకెళ్లాలి.

# 'మిత్ర మండలి' టీజర్ ఆవిష్కరణ

బన్నీ వాస్ నూతన నిర్మాణ సంస్థ బి.వి. వర్క్స్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్‌టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'మిత్ర మండలి'. అభిరుచి గల నిర్మాతలు కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంతో సోషల్ మీడియా సంచలనం నిహారిక ఎన్.ఎం. తెలుగు తెరకు పరిచయమవుతున్నారు. నూతన దర్శకుడు విజయేందర్ ఎస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్ కు విశేష స్పందన లభించింది. ఈ చిత్రం అపరిమిత వినోదాన్ని అందించనుందనే నమ్మకాన్ని పోస్టర్ కలిగించింది. తాజాగా 'మిత్ర మండలి' టీజర్ ను నిర్మాతలు విడుదల చేశారు. టీజర్ ఆవిష్కరణ కార్యక్రమం ఈరోజు(జూన్ 12) ఉదయం హైదరాబాద్ లోని ఏఏఏ సినిమాస్ లో జరిగింది. ఈ వేడుకకు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



త్వరలో థియేటర్లలో నవ్వుల పండుగ రాబోతుందని చాటిచెప్పేలా 'మిత్ర మండలి' టీజర్ ఉంది. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా పోటాపోటీగా టీజర్ లో నవ్వులు పంచారు. క్రికెట్ తరహా కామెంటరీతో టీజర్ ను వినోదభరితంగా మలిచిన తీరు ఆకట్టుకుంది. "బ్యాట్ లేకుండా క్రికెట్ ఆడతారు.. బోర్డు లేకుండా క్యారమ్స్ ఆడతారు.. రోజూ ఎవరో ఒకర్ని ఎర్రిపప్పని చేస్తారు" అంటూ ప్రధాన పాత్రధారులు ఎలాంటి హాస్యాన్ని పంచబోతున్నారో చెప్పకనే చెప్పేశారు. ఇక టీజర్ లో వెన్నెల కిషోర్, సత్య మధ్య కామెడీ డైలాగ్ లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆద్యంతం నవ్వులు పంచుతున్న ఈ 'మిత్ర మండలి' టీజర్.. నిమిషాల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

టీజర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథి, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, "బన్నీ వాసు సమర్పిస్తున్న మొదటి సినిమాగా, నా మిత్రులందరూ కలిసి తీసిన ఈ 'మిత్ర మండలి' టీజర్ ను లాంచ్ చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను. నేను యంగ్ స్టర్స్ తో ఎక్కువగా టైం స్పెండ్ చేస్తుంటాడు. దాని వల్ల స్క్రిప్ట్ ఎంపిక వంటి విషయాల్లో ఎంతో హెల్ప్ జరుగుతుంటుంది. ఒకసారి వాసు ఈ కథ వినమని దర్శకుడిని నా దగ్గరకు పంపించాడు. కానీ, మీ ముందు కథ చెప్పలేకపోతున్నాను అని దర్శకుడు వెళ్ళిపోయాడు. నేను కథ వినకుండానే, నేరుగా ఈ సినిమా చూడబోతున్నాం. వీరందరి మాటలు వింటుంటే.. దర్శకుడిలో ఎంతో ప్రతిభ ఉందని అర్థమవుతోంది. ప్రియదర్శి మాకు ఒక వెబ్ సిరీస్ చేశాడు. అప్పుడే అనిపించింది.. ఇతను మంచి స్థాయికి వెళ్తాడని. యాక్టర్ గా ఎంత చేయాలో, ఎంత చేయకూడదో తెలిసిన మనిషి. కోర్ట్ సినిమాలో అద్భుతంగా నటించాడు. సోషల్ మీడియాలో నిహారికకు మంచి ఫాలోయింగ్ ఉంది. తనకి ఆల్ ది బెస్ట్. నిర్మాతలతో నాకు మంచి అనుబంధం ఉంది. టీజర్ చాలా బాగుంది. ఈ చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటూ, చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్." అన్నారు. అతిథి, దర్శకుడు అనుదీప్ కె.వి. మాట్లాడుతూ, "ఈ మిత్ర మండలి చిత్ర దర్శకుడు విజయ్ నాకు స్నేహితుడు. అవుట్ అండ్ అవుట్ కామెడీతో ఈ స్టోరీ రెడీ చేసుకున్నాడు. రైటింగ్ క్రేజీగా ఉంటుంది. సినిమా మొదటి నుంచి చివరి వరకు మీరు ఎంజాయ్ చేస్తూనే ఉంటారు. ఇలాంటి యువ ప్రతిభను ప్రోత్సహిస్తున్న బన్నీ వాస్ గారికి కృతజ్ఞతలు. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటూ చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్" అన్నారు.

# 'కుబేర' ఆడియన్స్ కి చాలా డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్-ఛేంజర్‌గా నిలవబోతోంది. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, 'ట్రాన్స్ ఆఫ్ కుబేర', పీపీ డమ్ డమ్ సాంగ్స్ చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎస్‌విపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. కుబేర తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.



**'కుబేర' ప్రాజెక్టు ఎలా మెటీరియలైజ్ అయింది?**

శేఖర్ కమ్ముల 'లవ్ స్టోరీ' తర్వాత ఈ ఐడియాని మాకు చెప్పడం జరిగింది. ఈ కథకు ధనుష్ అయితే బాగుంటుందని ఆయన భావించారు. ఆయనకి ఈ కథని చెప్పారు. ధనుష్ కథ 20 నిమిషాలు విని వెంటనే సైన్ చేశారు. తర్వాత ప్రాజెక్ట్ ని స్టార్ట్ చేశాము.

ధనుష్గారు పాన్ ఇండియా స్టార్. ఆయన హిందీలో కూడా సినిమాలు తీశారు. నాగార్జున కూడా ఎప్పటినుంచో హిందీ సినిమాల్లో ఉన్నారు. రష్మిక గురించి అందరికీ తెలుసు. ఇండియాలో ఆమె పాపులర్ యాక్ట్రెస్. కథకి అనుగుణంగానే ఇంత బిగ్ స్టార్ కాస్ట్ తో ఈ సినిమాని చేయడం జరిగింది. ధనుష్, నాగార్జున. రష్మిక అందరూ అద్భుతంగా సపోర్ట్ చేశారు. కుబేర తెలుగు, తమిళ్ స్ట్రయిట్ మూవీ. హిందీలో డబ్ చేసి రిలీజ్ చేస్తున్నాము. ఫస్ట్ కాఫీ ఆల్రెడీ రెడీ అయింది. సినిమా అద్భుతంగా వచ్చింది.

**శేఖర్ కమ్ముల ఫస్ట్ టైం ఇంత బిగ్ స్టార్ కాస్ట్ తో సినిమా చేస్తున్నారు కదా? ఇది ఎంత డిఫరెంట్‌గా ఉండబోతుంది ?**

శేఖర్ కమ్ముల మాకు చాలా ఇష్టమైన డైరెక్టర్. ఆయన లీడర్ సినిమా ఎప్పుడు చూసినా సరే చాలా ఫ్రెష్‌గా అనిపిస్తుంది. ఈసారి మరింత బిగ్గర్ స్టార్ కాస్ట్ తో తీశారు. కచ్చితంగా ఆడియన్స్‌కి చాలా న్యూ ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతుంది. చాలా డిఫరెంట్ మూవీ ఇది. శేఖర్ కమ్ముల స్టార్స్‌ని క్యారెక్టర్స్ గానే చూస్తూ సినిమా తీసే ఫిలిం మేకర్. ఈ సినిమాలో కూడా క్యారెక్టర్స్ కనిపిస్తాయి.

**కుబేర కాన్ఫ్లిక్ట్ ఏమిటి?**

మోస్ట్ రిచెస్ట్ మాన్ ఇన్ ద వరల్డ్, ది పూరెస్ట్ మ్యాన్ ఇన్ ది స్ట్రీట్స్ ఇది కాన్ఫ్లిక్ట్.

**కుబేర కథలో మిమ్మల్ని ఎక్సైజ్ చేసిన ఎలిమెంట్ ఏమిటి?**

శేఖర్ మంచి ఎమోషన్స్ తో ఆడియన్స్ ని టచ్ చేస్తూ ఫీల్ ఉండే సినిమాలను తీస్తారు. ఈ సినిమా కూడా అలాంటిదే. ఇందులో ఉండే ఎమోషన్స్ ఆడియన్స్ కి కనెక్ట్ అవుతాయి.

షూటింగ్ లో ఎలాంటి ఛాలెంజస్ ఎదుర్కొన్నారు?

రియల్ లొకేషన్స్ లో షూట్ చేయడం ఎప్పుడూ కూడా సవాల్ తో కూడుకున్నదే. ఈ సినిమా కోసం అన్ని రియల్ లొకేషన్స్ లోనే షూట్ చేశాం. రియల్ స్లమ్స్, గార్బేజ్, డంపింగ్ యార్డ్స్ లో తీసాము. బొంబాయిలో సినిమాని సూట్ చేయడం మరో ఛాలెంజ్. రియల్ వీధుల్లో సినిమాని సూట్ చేయడం జరిగింది. అది రియల్ ఛాలెంజ్.

మేము బడ్జెట్ గురించి ఎప్పుడూ ఆలోచించలేదు. కంటెంట్ కు కావలసిన బడ్జెట్ తో ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా చేశాం. సినిమాని చాలా గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నాము. దాదాపు 1600 స్క్రీన్స్ లో సినిమా రిలీజ్ కాబోతోంది. చాలా అద్భుతమైన ఓపెనింగ్స్ వస్తాయనే నమ్మకం వుంది.

**నాగార్జునని ఎలా ప్రాజెక్టులో తీసుకొచ్చారు?**

నాగార్జునతో వర్క్ చేయాలని మాకు ఎప్పటినుంచో ఉండేది. శేఖర్ కి ఈ పాత్ర కోసం నాగార్జున తప్పితే మరొకరు కనిపించలేదు. నాగ్ సర్ కి ఈ కథ నచ్చింది. ఆయన చాలా అద్భుతంగా నటించారు. ఆయన్ని తప్పితే మరొకరిని ఆ పాత్రలో ఊహించలేనంత గొప్పగా పెర్ఫార్మ్ చేశారు.

# పవర్‌స్టార్‌తో సముద్రఖని




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చకాచకా పెండింగ్ షూటింగ్‌లు పూర్తి చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే 'హరిహర వీరమల్లు', 'ఓజీ' షూటింగ్లు పూర్తి చేసి పంపించాడు. ఇటీవలే 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రాన్ని కూడా పట్టాలెక్కించారు. ఎక్కడ ఆగిందో అక్కడ నుంచి పవన్ మళ్లీ షూటింగ్ మొదలు పెట్టారు. ఈ చిత్రం షూటింగ్ కూడా రెండు నెలల్లో చుట్టేస్తారు. అదే ప్రణాళికతో హరీష్ శంకర్ ముందుకెళ్తున్నాడు. అన్ని అనుకున్నట్లు జరిగితే ఇదే ఏడాది 'ఉస్తాద్ భగత్‌సింగ్' కూడా రిలీజ్ అవు తుంది. పవన్ పేరిట ఒకే ఏడాది మూడు చిత్రాలు రిలీజ్ చేసిన హీరోగా స్టార్ హీరోల చరిత్రలోనూ నిలిచిపోతాడు. ఈ మూడు సిని మాలు రిలీజ్ అయితే పవన్ కమిట్ అయిన చిత్రాల జాబితా కూడా పూర్తవుతుంది. మరి అటుపై పవన్ డిప్యూటి సీఎం పదవికే పరిమితవుతారా? అంటే నో ఛాన్స్ అన్నట్లే కనిపిస్తుంది సన్నివేశం. అల్లు అరవింద్ పవన్ కళ్యాణ్ నటుడు కం డైరెక్టర్ సముద్రఖనికి కూడా ఓ కమిట్ మెంట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అత డితో ఓ సినిమా చేస్తానని గతంలో ప్రకటించారు. అయితే అది ఇంతవరకూ ప్రకటనగానే కనిపించింది. తాజా గా ఆ చిత్రాన్ని కూడా పీకే లోడ్ చేస్తున్నాడు. పవన్ అండ్ సముద్రఖని కాంబినేషన్ లోడింగ్ అంటూ ఓ వార్త తెరపైకి వచ్చింది. అన్ని అనుకున్నట్లు జరిగితే గనుక వచ్చే ఏడాది ఈ చిత్రం పట్టాలెక్కే అవకాశం ఉంది. ఇప్పటికే సముద్ర ఖనితో పవన్ కళ్యాణ్ 'బ్రో' సినిమా చేసిన సంగతి తెలిసిందే. అయితే అందులో పవన్ కళ్యాణ్ హీరో కాదు. ఆయన మేనల్లుడు సాయి దుర్గ తేజ్ హీరోగా నటించాడు. మేనల్లుడు కోసం అందులో దైవం పాత్ర పోషించాడు. ఆ సినిమాకు డివైడ్ టాక్ వచ్చింది. కానీ మేకర్ గా సముద్రఖని కి మంచి పేరొచ్చింది. ఆ సమయంలో ఇద్దరు కలిసి పనిచేయాలనుకున్నారు.

# గోపీచంద్33- అద్భుతమైన బర్త్ డే గ్లింప్స్



మాచో స్టార్ గోపీచంద్ ప్రస్తుతం తన కొత్త చిత్రం #గోపీచంద్33లో నటిస్తున్నారు. విజనరీ సంకల్ప్ రెడ్డి దర్శక`త్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్నారు. పవన్ కుమార్ సమర్పణలో నిర్మిసు_్తన్నారు. భారీ బడ్జెట్‌తో భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ హిస్టారికల్ ఎపిక్ షూటింగ్ జరుగుతోంది. గోపీచంద్ పుట్టినరోజును పురస్కరించు కుని, మేకర్స్ అద్భుతమైన పోస్టర్, గ్లింప్స్‌ను విడుదల చేశారు. గోపీచంద్ లుక్ చూస్తే షాక్ అవ్వాల్సిందే. ఒక యోధుడిగా అద్భుతంగా ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు. పొడవాటి జుట్టు, యుద్ధగాయాలు, నుదిటిపై వీర తిలకంతో కనిపించిన ఇంటెన్స్ లుక్ ఫ్యాన్స్‌ను సర్ ప్రైజ్ చేసింది. చేతిలో ఖడ్గంతో యుద్ధరంగంలో కనిపించిన ఈ పోస్టర్ శక్తి, శౌర్యాన్ని ప్రజెంట్ చేస్తోంది. మంచుతో కప్పబడిన అద్భుతమైన పర్వత శ్రేణుల నడుమ గ్లింప్స్ ప్రారంభమవుతుంది. ఓ యోధుడు తన టెంట్ నుంచి బయటకు వస్తాడు. తాను ప్రేమగా పెంచిన గుర్రంతో మమేకమయ్యే విజువల్‌లో తన తలను గుర్రం తలపై ఆనిస్తూ, మౌనంగా ఓ వాగ్దానాన్ని చేస్తాడు. దీనికి బ్యాక్గ్రౌండ్‌లో "ధీర ధీర" సంగీతం మ్యాజికల్ అనుభూతిని కలిగిస్తుంది. ఈ విజువల్స్ మనసును తాకుతూనే పవర్‌ఫుల్‌గా, పీస్ మెడిటేటివ్ ఫీల్‌ను ఇస్తున్నాయి.

# చందమామ డైరెక్టర్‌గానా?



టాలీవుడ్ ఆడియన్స్‌ను కట్టిపడేసిన హీరోయిన్లలో చందమామ కాజల్ కూడా ఒకరు. స్క్రీన్ పై ట్రెండీ గా కనిపించడంతో పాటూ హీరోల పక్కన మాస్ స్టెప్పులేస్తూ తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించిన కాజల్ కేవలం సినిమాలే కాకుండా వెబ్‌సిరీస్‌లు, స్పెషల్ సాంగ్స్ కూడా చేస్తూ తనదైన గుర్తింపు తెచ్చుకుంది. పాన్ ఇండియన్ హీరోయిన్ గాపేరు తెచ్చుకున్న కాజల్, తెలుగు సినిమాల్లో నటించి బాగా పాపులర్ అయింది. మొదట్లో గ్లామరస్ పాత్రల్లో నటించినా, ఆ తర్వాత మగధీర, చందమామ లాంటి సినిమాల్లో మంచి పాత్రలు చేసి మెప్పించిన కాజల్, ఆ తర్వాత తమిళంలో అందాల ఆరబోతకే ఎక్కువగా పరిమితమైంది. మధ్యలో ఒకటి రెండు లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేసినా అవి ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. 2020లో గౌతమ్ కిచ్లుని పెళ్లి చేసుకుని మధ్యలో కొన్నాళ్ల పాటూ కాజల్ ఇండస్ట్రీకి దూరమైంది. బాబు పుట్టాక మళ్లీ ఇండస్ట్రీకి రీఎంట్రీ ఇచ్చిన కాజల్, ప్రస్తుతం కమల్ హాసన్ చేస్తున్న ఇండియన్3లో ఓ కీలక పాత్రలో నటిస్తోంది. దీంతో పాటూ మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టుగా వస్తున్న మైథలాజికల్ మూవీ కన్నప్పలో పార్వతీదేవిగా నటించింది. ఇవి కాకుండా కాజల్ చేతిలో కొత్త అవకాశాలేమీ లేవు. ఓ వైపు కమర్షియల్ యాడ్స్‌లో నటిస్తూ, మరోవైపు సొంత బిజినెస్‌లతో కూడా కాజల్ బిజీగా ఉంది. అయితే సినిమాల పరంగా తనకు ఛాన్సులు తక్కువైన నేపథ్యంలో మళ్లీ అవకాశాలను దక్కించుకోవాలనే ఆలోచనతో కాజల్ ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే కాజల్ మెగాఫోన్ ను పట్టి డైరెక్టర్ గా సినిమా చేయాలని చూస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. ప్రైమ్ టైమ్‌లోకి రావాలనే ఆలోచనతో స్వీయ దర్శకత్వంలో హీరోయిన్‌గా సినిమా చేయాలని చూస్తోందట. బాలీవుడ్‌లో కమర్షియల్ అంశాలతో ఓ సినిమాను తెరకెక్కించడానికి కాజల్ సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044